www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | మంగళవారం,సెప్టెంబర్29,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:205 | పేజీలు: 8 | వెల: రూ.5/-

దిగివస్తున్న బంగారం.. తెలుగు రాష్ట్రాల్లో నేటి ధరలు

దేశీయ మార్కెట్‌లో బంగారం ధరల పతనం కొనసాగుతోంది. సోమవారం భారీగా క్షీణించిన పసిడి ధరలు, మంగళవారం కూడా అదే బాటలో పయనిస్తున్నాయి. కేవలం ఒక్కరోజే తులం బంగారంపై సుమారు రూ. 2,500 వరకు తగ్గడంతో, కొనుగోలుదారులు మార్కెట్ పరిణామాలను ఆసక్తిగా గమనిస్తున్నారు.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణ భయాలు, అమెరికా ట్రెజరీ బాండ్ల రాబడులు ఆకర్షణీయంగా మారడం వంటి అంతర్జాతీయ పరిణామాలు పసిడి ధరలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ బలపడటంతో, సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారంపై మదుపర్లలో ఆసక్తి తగ్గుతోందని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సోమవారం ఒక్కరోజే రూ. 2,500 వరకు తగ్గిన బంగారం

నాడు సైమన్ గో బ్యాక్ నేడు

సర్ గో బ్యాక్

- ఎస్ఐఆర్ పేరిట 30 కోట్ల ఓట్లను తొలగించే ప్లాన్
- ఈసీని సైమన్ కమిషన్‌లా వాడుకుంటున్నరు
- రాష్ట్రాభివృద్ధికి ప్రధానమంత్రి సహకారమేదీ?

మళ్లీ దేశమంతా ఏకమవుతుంది మోదీ కుట్రలు సాగవు



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్ర భుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై స ంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం దేశంలో ఉత్తర, దక్షిణ భారత్ మధ్య కాకుండా, 'గుజ రాత్ వర్సెస్ దేశం' అన్నట్లుగా పరిస్థితులు నెల కొన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. అ సోంకు చెందిన 'ప్రతిదిన్' దినపత్రిక "భారత్ తదుపరి అధ్యాయం" అనే అంశంపై నిర్వ హించిన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశా రు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మో దీ ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) టెండర్లకు కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అనుమతులు ని లిపివేసిందని మండిపడ్డారు. దేశం నిధులను గుజరాత్‌కు మాత్రమే తరలిస్తున్నారని, అందుకే ఇది గుజరాత్ వర్సెస్ దేశం అనే పోరాటంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో కేంద్ర ప్రభుత్వం పెద్ద కుట్రకు పాల్పడుతోందని రేవ ంత్ ఆరోపించారు. ఈ ప్రక్రియ ద్వారా పేదలు, ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను తొ లగిస్తున్నారని, ఇప్పటికే దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారని, భవిష్యత్తులో మరిన్ని ఓట్లు తొలగించే ప్రణాళికతో ఉన్నారని విమర్శిం చారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'ఎ స్ఐఆర్ గో బ్యాక్' ఉద్యమం రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్‌ను కేంద్రం తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకు ంటోందని దుయ్యబట్టారు.

క్రీడాకారులకు పూర్తి

మద్దతు ఇస్తాం

అంధుల క్రికెట్‌కు మంత్రి నారా లోకేశ్ భరోసా



- ఏపీలో అంధుల క్రికెట్‌ను బలోపేతం చేయడంపై కీలక చర్చ
- అంధ క్రికెటర్ల కోసం ప్రత్యేక మైదానాలు ఏర్పాటు చేస్తామని హామీ
- వారి ప్రతిభ, సంకల్పానికి అండగా నిలుస్తామన్న మంత్రి

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్‌లో అంధుల క్రికెట్‌కు రాష్ట్ర ప్రభుత్వం పూ ర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని, క్రీడాకారులకు అవ సరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అంది స్తుందని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. భారత అంధుల క్రికెట్ జట్టుకు మూ డు ప్రపంచకప్‌లు అందించిన మాజీ కెప్టెన్, అర్జున అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి సోమవారం మ ంత్రి లోకేశ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అంధుల క్రికెట్ ఎదుర్కొంటున్న సవాళ్లు, క్రీ డాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వారు సుదీర్ఘంగా చర్చించారు.ఈ భేటీ అనంతరం మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు.

అజయ్ కు మార్ రెడ్డిని కలవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో అంధుల క్రికెట్‌ను మరి ంత బలోపేతం చేయడం, రాష్ట్ర, దేశ స్థాయిల్లో ప్రాతి నిధ్యం వహించిన క్రీడాకారులకు మద్దతుగా నిలవడం, ప్రత్యేకించి దృష్టి లోపం ఉన్న క్రికెటర్ల కోసం ప్రత్యేక క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వంటి కీలక అంశాలపై చర్చిం చాం" అని లోకేశ్ తెలిపారు.

కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వం

కీలక నిర్ణయం

- ఢిల్లీలో వాయు కాలుష్య నియంత్రణకు ముందస్తు చర్యలు
- నవంబర్ 1 నుంచి రెట్టింపు కానున్న పార్కింగ్ ఛార్జీలు
- ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలు




న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం)

ప్రతి ఏటా శీతాకాలంలో తీవ్ర వాయు కాలుష్యంతో ఇబ్బందులు ఎదు ర్కొంటున్న దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వం ముందస్తు నియంత్రణ చ ర్యలకు ఉపక్రమించింది. కాలుష్య తీవ్రతను తగ్గించే లక్ష్యంతో 2026 నవంబర్ 1వ తేదీ నుంచి కఠిన నిబంధనలను అమలు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా పార్కింగ్ ఛార్జీలను రెట్టింపు చేయ డంతో పాటు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధా నాన్ని తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.కొత్త నిబంధనల ప్రకారం, నవంబర్ 1 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు కేవలం 50 శాతం సిబ్బందితోనే కార్య కలాపాలు సాగించాలి.

ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ

- దానం నాగేందర్‌పై అనర్హత వేటుతో ఖైరతాబాద్ స్థానం ఖాళీ
- అసెంబ్లీ నుంచి అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ




హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీ అయినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. సి ట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటంతో ఈ స్థానాన్ని ఖాళీగా గుర్తిస్తూ తెలంగాణ శాసనసభ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. హై కోర్టు తీర్పును అనుసరించి, 2024 ఏప్రిల్ 23వ తే దీ నుంచే ఆయన సభ్యత్వం రద్దయినట్లు ఈ నో టిఫికేషన్‌లో స్పష్టం చేశారు.

తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

- సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు
- నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో 35 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి. ఎల్ నినో ప్రభావం కారణంగా పగటి ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీల మేర ఎక్కువగా రికార్డవుతున్నాయి. ఫలితంగా రాష్ట్ర ప్రజలు అకాల వేడితో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు.నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిలా ల్లో గరిష్ఠంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు న మోదయ్యాయి.

రేవంత్‌పై బండి

సంజయ్ ఫైర్



- రాముడు, శివుడి మధ్య రేవంత్ రెడ్డి రాజకీయ చిచ్చు పెడుతున్నారన్న బండి సంజయ్
- కులం, ప్రాంతం తర్వాత దేవుళ్లను కూడా విభజిస్తున్న కాంగ్రెస్ అని విమర్శ

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బ ండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాం గ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దే వుళ్లను కూడా విభజించే నీచమైన ప్రయత్నం చే స్తోందని ఆయన ఆరోపించారు. రాముడు, శివుడి మ ధ్య రాజకీయ విభజన రేఖలు గీస్తూ, ఉత్తర, దక్షిణ భా రత దేవుళ్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని సో మవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో దు య్యబట్టారు.

"ఫుడ్ లేబుల్స్‌లో

జాప్యం ఎందుకు?

- ఫుడ్ లేబులింగ్ విధానంలో జాప్యంపై ఎఫ్ఎస్ఎస్ఏకి సుప్రీంకోర్టు అక్షింతలు
- ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయమన్న అత్యున్నత న్యాయస్థానం
- ప్యాకెట్ల ముందు భాగంలో హెచ్చరికలు జారీ చేసే కొత్త విధానంపై విచారణ
- 'అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్'కు స్పష్టమైన నిర్వచనం ఇవ్వాలని ఆదేశం
- తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీం.. మూడు రోజుల్లో రాతపూర్వక నివేదికలకు ఆదేశం

న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం)

ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై 'ఫ్రంట్ ఆఫ్ ప్యాక్ లేబులింగ్ విధానం అమలులో జరుగుతున్న జాప్యంపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఇది ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన అత్యంత కీలకమైన అంశమని, దీని అమలులో ఇంత జాప్యం తగదని స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించి ఎఫ్ఎస్ఎస్ఏఐ దాఖలు చేసిన అఫిడవిట్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, తన తీర్పును రిజర్వ్‌లో ఉంచింది.

హైదరాబాద్‌లో మళ్లీ చెడ్డీ గ్యాంగ్ కలకలం

- హైదరాబాద్ మణికొండలో చెడ్డీ గ్యాంగ్ ప్రత్యక్షం
- అపార్ట్‌మెంట్‌లో చోరీకి పాల్పడి మహిళపై దాడి



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్ నగరంలో మరోసారి చెడ్డీ గ్యాంగ్ కలకలం రేపింది. మణికొండలోని ఒక అపార్ట్‌మెంట్‌లోకి చొరబ డిన ఈ ముఠా సభ్యులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావ డంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

టీజీపీఎస్సీ కీలక ప్రకటన

టీజీపీఎస్సీ పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలోని నిరుద్యోగులకు కీలక సమాచారం. రా ష్ట్రంలోని పలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబం ధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీ పీఎ స్సీ) పరీక్షల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేసింది. ఈ పరీ క్షలన్నీ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీ బీ టీ) విధానంలో నిర్వహించనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది.

నాడు సైమన్ గో బ్యాక్ నేడు సర్ గో బ్యాక్

మొదటి పేజీ తరువాయి

'సర్' పేరిట కుట్ర

'1919లో భారత ప్రభుత్వ చట్టం అమలు, దేశంలో పాలనా నిబంధనలు సమీక్షకు 19 28లో సైమన్ కమిషన్‌ను నియమించారు. అందులో ఏడుగురికి ఏడుగురు బ్రిటిషర్లు ఉంటే మాకు ఏం న్యాయం ఏం జరగుతుందని లాలా లజపతిరాయ్ ఉద్యమం లేవదీ శారు. సైమన్ గో బ్యాక్ నినాదాన్ని ఇచ్చారు. దేశమంతా ఏకమైంది. ఆందోళనలపై లాఠీఛార్జీ చేశారు. అందులో లాలా లజపతిరా య్ చనిపోయారు. అప్పుడు భగత్ సింగ్ జెండా ఎత్తారు.వందేండ్ల అనంతరం ఇప్పు డు ప్రధాని మోదీ ఎన్నికల కమిషన్‌ను సైమ న్ కమిషన్ మాదిరిగా ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. నాటి ఎత్తుగడలనే బ్రిటిష్ జనతా పార్టీ వేస్తున్నది. దేశంలో ఎ న్నోసార్లు సర్ ప్రక్రియ జరిగినప్పటికీ ఇప్పు డు మాత్రం ఓటు హక్కును తొలగించేందుకే చేస్తున్నారు' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సర్'కు వ్యతిరేకంగా దేశమంతా ఏకమవుతుందని.. మమతా బెనర్జీ, శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే, స్టాలిన్‌తో పాటు అందరూ ఉద్యమిస్తారని, కుట్రలు సాగబోవని ఆయన అన్నారు.

జనాభా పెరిగితే ఓట్లు పెరగవా?

'దేశంలో జనాభా పెరిగితే ఓట్లు పెరుగుతాయి. నాడు దేశంలో 35 కోట్ల జనాభా ఉంటే ఇప్పుడు 140 కోట్ల జనాభా. ఏటా జనాభా పెరుగుతున్నది. మన ఓటు హక్కు ను 21 ఏండ్ల నుంచి 18 ఏండ్లకు తగ్గించుకున్నాం. ప్రధాని మోదీ, సీఈసీ జ్ఞానేష్ కుమార్ కలిసి ఓట్లను ఎందుకు తొలగిస్తున్నారు. 2014లో మోదీ ప్రధాని అయిన ప్పుడు 81 కోట్ల ఓట్లు, ఆ తర్వాత 2019లో 91 కోట్ల ఓట్లు, 2024లో 97 కోట్ల ఓట్లు ఉంటే.. ఇప్పుడు 30 కోట్ల ఓట్లు తొలగించాలని మోదీ చూస్తున్నారు. తనను ఎవరైతే వ్యతిరేకించారో వాళ్ల ఓట్లు తొలగిస్తారు.బీజేపీ వాళ్లకు ఉన్న ఆయుధం వాట్సాప్, సోషల్ మీడియా. ఎవరైతే వాళ్లకు వ్యతిరేకంగా పోస్టులు పెడతారో ఆ పోస్ట్ పెట్టిన వారి ఓట్లు తొలగిస్తారు' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఏఐ టెక్నాలజీ వాడి ఓట్లు తీసివేస్తున్నారని, ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు కమిషనర్లకు తెలియకుండా సీఈసీ జ్ఞానేష్ కుమార్ అన్ని నిర్ణ యాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను నార్త్‌కొరియా అధ్యక్షుడు కిమ్ వద్దకు శిక్షణకు పంపిస్తే.. ఇక్కడికి వచ్చి మోదీకి వందకు వంద శాతం ఓట్లు వేయిస్తారని ఆయన విమర్శించారు. ఎన్నికల ప్రచారం చూడండి

ఎన్ఎస్‌యూఐ ప్రభావం లేదు

తెలంగాణలో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణలో విద్యార్థి సంఘాలు చాలా తక్కువ.. లెఫ్ట్, రైట్ సంఘాలున్నాయి. ఎన్ఎస్‌యూ ఐ ప్రభావం పెద్దగా లేదు. ఉత్తర భారతదేశంలో, దక్షిణ భారతదేశంలో రాజకీయాల శైలి వేరు. మా దగ్గర యూనివర్సిటీ లా కా లేజ్, ఆర్ట్స్ కాలేజీ నాయకునిగా ఏబీవీపీలో గెలిచిన వారు తర్వాత కాంగ్రెస్ నుంచి ఎ మ్మెల్యేగా పోటీ చేస్తారు' అని పేర్కొన్నారు. 'రాష్ట్రంలో 2014 ఎన్నికల తర్వాత పోటీ కేసీఆర్, రేవంత్ మధ్య అన్నట్లు మారింది. కేసీ ఆర్ నన్ను అనేక సార్లు జైలుకు పంపారు. నేను అసెంబ్లీకన్నా జైలుకే ఎక్కువ సార్లు వెళ్లాను' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

విద్యా విధానాన్ని గాడిలో పెడుతున్నం

రాష్ట్రం విద్యా విధానాన్ని గాడిలో పెడుతున్నామని.. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ నుంచి 12వ తరగతి వరకు భాష, నైపుణ్యా లు నేర్పుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అ న్నారు. '12వ తరగతిలోపు ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పుతున్నాం. 12వ తరగతి తర్వాత నైపుణ్యాలు నేర్పుతున్నాం. మా రా ష్ట్రం నుంచి ఏటా దాదాపు 1.80 లక్షల మం ది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారు. అందులో కేవలం 20 వేల మంది ఉద్యోగాలు పొందుతున్నారు. మిగతా వాళ్లు వాళ్ల చదువు, స్థాయికి తగని ఉద్యోగాలు చే స్తున్నారు.ఎందుకంటే వాళ్లకు అవసరమైన నైపుణ్యాలు లేవు. అందుకే యంగ్ ఇండి యా స్కిల్స్ యూనివర్సిటీ పెట్టాం. సర్టిఫికెట్ల కోసం చదువు వద్దు.. నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచిస్తున్నా. ఉద్యోగాలు కల్పించే నై పుణ్యాలకు సంబంధించిన కోర్సుల రూపకల్పన చేశాం. ఐటీఐలను ఏటీసీలుగా మార్చ డంతో ఉద్యోగాలు వస్తున్నాయి' అని ఆ యన వివరించారు. దేశంలో సగటున 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉంటే, తెలంగాణలో 17 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నా టీచర్లను నియమిస్తున్నామన్నారు.

రాష్ట్రాభివృద్ధికి మోదీ సహకారమేదీ?

గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నప్పుడు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ముందాతనంతో వ్యవహరించి గుజరాత్ అభివృద్ధి చాలా సహకరించారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. "నాడు మన్మోహన్ సింగ్ మోదీకి ఇచ్చిన మద్దతులో 10 శాతం కూడా మోదీ మాకు ఇవ్వడం లేదు. మేం కలిసినప్పుడు ఆయన మంచిగానే ఉంటారు. కానీ మా రాష్ట్రానికి మెట్రో రైలు, రీజినల్ రింగు రోడ్డు, జాతీయ రహదారుల విస్తరణకు ఏమాత్రం సహకరించడం లేదు. 360 కిలోమీటర్ల రీజినల్ రింగు రోడ్డుకు టెండర్లు పిలిచాం.రెం డేండ్లవుతున్నా పీఎం కార్యాలయంలోనే ఉండిపోయింది. మేం నితిన్ గడ్కరీని ఎప్పు డూ అడిగినా.. 'నా చేతిలో ఏమీ లేదు, మోదీ దగ్గర ఫైల్ ఉంది' అంటారు. సెమీ కండక్టర్ ప్రాజెక్టును చివరి నిమిషంలో గుజరాత్ తీసుకెళ్లారు. ఇది ఉత్తరాది, దక్షిణాది అంశం కాదు.. గుజరాత్, మిగతా దేశం వ్యవహారంలా ఉంది. మోదీ ఉత్తరప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నా గుజరాత్‌కే అన్నీ తీసుకెళు తున్నారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

చిన్న రాష్ట్రాలను ఖతం చేస్తారేమో!

నియోజకవర్గాల పునర్విభజన సమస్య అనేది రాజకీయాల అంకెల ఆటలా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. "రాజకీయా ల్లో మీ దగ్గర సంఖ్యా బలం ఉంటేనే ఢిల్లీకి పిలిచి మాట్లాడుతుంది. లేకపోతే గేటు దగ్గరకు రానివ్వరు. అందుకే నేను సాధారణ మైన పరిష్కారం చూపుతున్నాను. 1976లో ఇందిరా గాంధీ 543 సీట్లకు లోక్‌సభ స్థానాలను ఫ్రీజ్ చేశారు. కేంద్రం కుటుంబ నియం త్రణ పిలుపునిస్తే దక్షిణాది రాష్ట్రాలు అమలు చేశాయి. ఉత్తరాదిలో అది జరగలేదు.దీం తో జనాభాలో హెచ్చుతగ్గులు పెరిగా యి. అందుకే ఇందిరా గాంధీ 25 ఏళ్లు ఆ సంఖ్య ను ఫ్రీజ్ చేశారు. తర్వాత వాజ్‌పేయి మరో 25 ఏళ్లు దాన్ని పొడిగించారు. 2026లో మోదీ అలానే మరో 25 ఏళ్లు పొడిగిస్తే ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, మోదీ మాత్రం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల పేరుతో పెద్ద రాష్ట్రాలకు మరింత ప్రాతినిధ్యం పెంచుతూ, చిన్న రాష్ట్రాలను ఖతం చేయాలని చూస్తున్నారు" అని ఆరోపించారు.

మేం శివభక్తులం.. వాళ్లు రామ భక్తులు

'మేం (దక్షిణాది) ద్రావిడులం. వాళ్లు (ఉత్తరాది) ఆర్యులు. మేం శివ భక్తులం. వాళ్లు రామ భక్తులు. వాళ్లు రాముని సొమ్ము తిన్నారు. మోదీ ఎందుకు హరహర మహదేవ్ అనరు. బీజేపీ నేతలు వేదికలపై జై శ్రీరాం అంటారు, హరహర మహదేవ్ ఎందుకు అనరు. శివుడు పేదల దేవుడు.. శ్రీరాముడు సంపన్నుల దేవుడు. బీజేపీ సంపన్నుల పార్టీ" అని వ్యాఖ్యానించారు.

క్రీడాకారులకు పూర్తి మద్దతు ఇస్తాం

మొదటి పేజీ తరువాయి

ఈ భేటీ అనంతరం మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. అజయ్ కుమార్ రెడ్డిని కలవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో అంధుల క్రికెట్‌ను మరింత బలోపేతం చేయడం, రాష్ట్ర, దేశ స్థాయిల్లో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు మద్దతుగా నిలవడం, ప్రత్యేకించి దృష్టి లోపం ఉన్న క్రికెటర్ల కోసం ప్రత్యేక క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వంటి కీలక అంశాలపై చర్చించాం" అని లోకేశ్ తెలిపారు.అంధ క్రీడాకారుల ప్రతిభ, అకుంఠిత దీక్ష, వారు సాధించిన విజయాలు ఎంతో స్ఫూర్తిదాయకమని మంత్రి కొనియాడారు. "వారి ప్రతిభకు తగిన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తుంది" అని ఆయన తన పోస్టులో స్పష్టం చేశారు. అజయ్ రెడ్డి వంటి క్రీడాకారులతో నేరుగా చర్చించి, ప్రభుత్వపరంగా పూర్తి మద్దతు ప్రకటించడం పట్ల రాష్ట్రంలోని అంధ క్రీడా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.



"ఫుడ్ లేబుల్స్‌లో జాప్యం ఎందుకు?

మొదటి పేజీ తరువాయి

విచారణ సందర్భంగా జస్టిస్‌లు ఎఫ్ఎస్ఎస్ఏఐ వైఖరిని ప్రశ్నించారు. "ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సున్నితమైన అంశం. దీన్ని అమలు చేయడానికి మీకెందుకు ఇంత సమయం పడుతోంది? సమయాన్ని ఎందుకు వృధా చేయాలనుకుంటున్నారు? దీనిపై మాకు ఆందోళనగా ఉంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అంతేకాకుండా, "అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్"కు స్పష్టమైన, కచ్చితమైన నిర్వచనం ఉండాలని ఆదేశించింది. ఈ కేసులో సంబంధిత పక్షాలన్నీ మూడు రోజుల్లోగా తమ లిఖితపూర్వక వాదనలు సమర్పించాలని ఆదేశిస్తూ తీర్పును రిజర్వ్ చేసింది.

ఏమిటీ ఫ్రంట్ ఆఫ్ ప్యాక్ లేబులింగ్?

ప్రస్తుతం, ఆహార ప్యాకెట్ల వెనుక భాగంలో పోషకాలకు సంబంధించిన సమాచార పట్టిక ఉంటుంది. అయితే, ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రతిపాదించిన కొత్త విధానం ప్రకారం, నిర్ణీత పరిమితికి మించి అదనపు చక్కెర (షుగర్), కొవ్వు (ఫ్యాట్) లేదా ఉప్పు (సాల్ట్) ఉన్న ప్యాకేజ్డ్ ఫుడ్స్‌పై ముందు భాగంలోనే స్పష్టంగా కనిపించేలా ఒక హెచ్చరిక ఉంటుంది.ఈ హెచ్చరికను ప్యాకెట్ ముందు భాగంలో, ఎగువన ఎడమ వైపున, తెల్లటి చతురస్రంలో ఎర్రటి షడ్భుజి (ష్ట్రవఱఱస్త్రశీఅ) గుర్తుతో ముద్రిస్తారు. ఏ పోషకం పరిమితికి మించి ఉందో దాని పేరును ఆ గుర్తు లోపల పేర్కొంటారు. ఒకటి కంటే ఎక్కువ పోషకాలు అధికంగా ఉంటే, అన్నింటి పేర్లను అదే హెచ్చరిక గుర్తులో చూపిస్తారు. కేవలం ప్రాసెస్ చేసిన ఆహారం అని వర్గీకరించకుండా, అందులోని పోషకాల స్థాయిల ఆధారంగా ఈ హెచ్చరిక జారీ చేయడం ఈ విధానం ప్రత్యేకత. శీతల పానీయాల విషయంలో కూడా చక్కెర లేదా ఉప్పు పరిమితి దాటితే ఈ హెచ్చరిక తప్పనిసరి అవుతుందివినియోగదారులు ఒక వస్తువును కొనుగోలు చేసే సమయంలోనే ప్యాకెట్‌పై ఉన్న హెచ్చరికను చూసి, ఆరోగ్యకరమైన నిర్ణయం తీసుకోవడానికి ఈ ఫ్రంట్ ఆఫ్ ప్యాక్ లేబుల్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. అందుకే ప్రజారోగ్యం దృష్ట్యా ఈ అంశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ..

మొదటి పేజీ తరువాయి

2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ విజయం సాధించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు వేయాలని కోరతూ బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అయితే, ఆ పిటిషన్లను స్పీకర్ తిరస్కరించడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్ సెప్టెంబర్ 18న కీలక తీర్పు వెలువరించింది. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ తరపున లోక్‌సభకు పోటీ చేసిన సమయం నుంచే ఆయనపై అనర్హత వేటు అమల్లోకి వస్తుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ, అక్కడ కూడా ఆయన పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో ఆయన శాసనసభ్యత్వం రద్దు అధికారికంగా ఖరారైంది. ప్రస్తుతం ఆయన మాజీ ఎమ్మెల్యే అయ్యారు. మరోవైపు, త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తానే మళ్లీ విజయం సాధిస్తానని దానం నాగేందర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

టీజీపీఎస్సీ కీలక ప్రకటన..

మొదటి పేజీ తరువాయి

విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) పరిధిలోని అసిస్టెంట్ సైంటిస్ట్ పోస్టులకు అక్టోబర్ 24న, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు అక్టోబర్ 26న పరీక్షలు నిర్వహించనున్నారు. అదేవిధంగా, ఆర్ అండ్ బీ శాఖలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) పోస్టులకు నవంబర్ 6, 7 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి.పాఠశాల విద్యాశాఖకు చెందిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టుల భర్తీకి నవంబర్ 12, 13 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయని టీజీపీఎస్సీ వెల్లడించింది. ఈ షెడ్యూల్ విడుదలవడంతో అభ్యర్థులు తమ ప్రిపరేషన్‌ను వేగవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు.

తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

మొదటి పేజీ తరువాయి

నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో గరిష్ఠంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు కాగా, హైదరాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 31.8 డిగ్రీలకు బదులుగా ప్రస్తుతం 34 డిగ్రీలుగా నమోదవుతోంది.ఎల్ నినో ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

రేవంత్‌పై బండి సంజయ్ ఫైర్..

మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ కాశీ విశ్వనాథుని భక్తుడని, వేములవాడకు వచ్చారని గుర్తుచేశారు

ఓట్ల కోసం దేవుళ్లను వాడుకుని, ఇప్పుడు విభజిస్తున్నారని తీవ్ర ఆరోపణ

"కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు దేవుళ్ల మధ్య కూడా విభేదాలు సృష్టిస్తూ కొత్త హాలాహలాన్ని తయారు చేస్తోంది" అని బండి సంజయ్ విమర్శించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ, దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం ఉన్న తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. "మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న మహబూబ్‌నగర్‌లోనే హరిహర క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మన్యంకొండ ఉంది. శివుడు, విష్ణువుల ఐక్యతకు ప్రతీక అయిన ఆ క్షేత్రం గురించి మీకు తెలియదా?" అని నిలదీశారు.ప్రధాని నరేంద్ర మోదీ కాశీ విశ్వనాథుడైన శివుడికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మొట్టమొదటి ప్రధాని కూడా ఆయనేనని బండి సంజయ్ గుర్తుచేశారు. "ఎన్నికల సమయంలో దేవుళ్లపై ప్రమాణాలు చేసి ఓట్లు అడిగిన మీరు, ఇప్పుడు అదే ప్రజలను విభజించడానికి దేవుళ్లకు కులం, ప్రాంతం అంటగడుతున్నారు. శివుడి హృదయంలో విష్ణువు, విష్ణువు హృదయంలో శివుడు ఉంటారనేదే సనాతన ధర్మం" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలను హిందువులు గమనించాలని, బీజేపీ నేతలు 'హర్ హర్ మహాదేవ్' అనరని చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, ప్రధాని మోదీ స్వయంగా ఆ నినాదం చేస్తారని స్పష్టం చేశారు.

కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం



మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలు

నిర్మాణ, కూల్చివేత పనులపై పూర్తిగా నిషేధం

ఫిబ్రవరి 28 వరకు అమలులో ఉండనున్న నిబంధనలు

కొత్త నిబంధనల ప్రకారం, నవంబర్ 1 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు కేవలం 50 శాతం సిబ్బందితోనే కార్యకలాపాలు సాగించాలి. మిగిలిన 50 శాతం మంది ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ వెసులుబాటు కల్పించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు, నగర వ్యాప్తంగా భవన నిర్మాణ, కూల్చివేత పనులపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిషేధం విధించింది. వాహనాల వినియోగాన్ని నియంత్రించేందుకు ఈ కాలంలో పార్కింగ్ ఫీజులను కూడా రెట్టింపు చేయనున్నట్లు వెల్లడించింది.శీతాకాలంలో ఉష్ణోగ్రతలు పడిపోవడం, పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాలలో పంట వ్యర్థాలను కాల్చడం, వాహన కాలుష్యం, నిర్మాణ రంగ ధూళి, దీపావళి బాణసంచా, పారిశ్రామిక ఉద్గారాల వంటి కారణాలతో ఢిల్లీ నగరం ప్రతి ఏటా గ్యాస్ ఛాంబర్‌ను తలపిస్తోంది. దట్టమైన పొగమంచు కారణంగా ప్రజలు శ్వాసకోశ సమస్యలు బారిన పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ చర్యల ద్వారా శీతాకాలంలో కాలుష్య తీవ్రతను కొంతమేరకైనా తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

300 కోట్ల ప్రభుత్వ భూమిపై

కబ్జా నీడ!

- ఖానా మెట్టు సర్వే నం.41/13లో రెండు ఎకరాలకు పైగా భూమి చుట్టూ ఐరన్ షీట్లు!
- ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ తహసీల్దార్‌కు సీపీఐ నేతల వినతి
- ఆక్రమణలు తొలగించకపోతే కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగుతామని హెచ్చరిక



సామాన్యుడి అస్త్రం / శేరిలింగంపల్లి :

శేరిలింగంపల్లి మండల పరిధిలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందంటూ సీపీఐ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కానమెట్టు పరిధిలోని సర్వే నంబర్ 41/13లో రెండు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి చుట్టూ ఐరన్ షీట్లు ఏర్పాటు చేసి కబ్జాకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ శేరిలింగంపల్లి మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సుమారు రూ.300 కోట్ల విలువైన భూమిగా వారు పేర్కొంటున్న ఈ స్థలాన్ని రెవెన్యూ అధికారులు తక్షణమే పరిశీలించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు టి.రామకృష్ణ, శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె.చందు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు తహసీల్దార్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. ప్రభుత్వానికి చెందిన విలువైన భూములను రక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ యంత్రాంగంపై ఉందని, స్థలం చుట్టూ ఏర్పాటు చేసిన షీట్లను వెంటనే తొలగించాలని కోరారు. భూమి రికార్డులు, సరిహద్దులను పరిశీలించి ఆక్రమణ జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలి

ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లనివ్వకుండా కాపాడాలని సీపీఐ నేతలు కోరారు. సర్వే నంబర్ 41/13లోని భూమి ప్రభుత్వానిదని రికార్డుల్లో నిర్ధారణైతే, దానిని ప్రభుత్వ అవసరాలకు లేదా పేదలకు గృహ నిర్మాణం వంటి ప్రజాప్రయోజన కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. కోట్ల రూపాయల విలువైన భూముల విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి హద్దులను నిర్ధారించాలని డిమాండ్ చేశారు.

స్పందించకపోతే కలెక్టరేట్ ముట్టడి

ఫిర్యాదుపై అధికారులు తక్షణ చర్యలు చేపట్టకపోతే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున కమ్యూనిస్టు కార్యకర్తలతో ఆందోళన చేపడతామని సీపీఐ నేతలు హెచ్చరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన తహసీల్దార్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు టి.రామకృష్ణ, శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె.చందు యాదవ్‌తో పాటు కె.సుధాకర్, రామస్వామి, ఎస్.కొండలయ్య, ఎస్.వాసు తదితరులు పాల్గొన్నారు.

డెలివరీ బాయ్స్‌కు 'ఆశ్రయ్'..

- గిగ్ వర్కర్ల కోసం గచ్చిబౌలిలో ప్రత్యేక కేంద్రం
- అమెజాన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన సీఈసీ కమిషనర్ సుజాత
- విశ్రాంతి, తాగునీరు, చార్జింగ్, మరుగుదొడ్లు.. అన్ని డెలివరీ సిబ్బందికీ అందుబాటులోకి



సామాన్యుడి అస్త్రం / గచ్చిబౌలి :

ఎండ మండినా.. వాన కుమ్మరించినా.. ఆర్డర్ మాత్రం సమయానికి చేరాల్సిందే. నగర వీధుల్లో నిత్యం పరుగులు తీసే డెలివరీ సిబ్బందికి కాసేపు సేదతీరేందుకు సరైన చోటు దొరకడం కూడా కష్టమే. అలాంటి గిగ్ వర్కర్ల కోసం గచ్చిబౌలిలో ప్రత్యేకంగా 'ఆశ్రయ్' కేంద్రం అందుబాటులోకి వచ్చింది. అమెజాన్ ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని సీఈసీ కమిషనర్ సుజాత, జోనల్ కమిషనర్, అమెజాన్ ప్రతినిధులు కలిసి ప్రారంభించారు.

డెలివరీ సిబ్బందికి కాసేపు సేదతీరే చోటు

రోజంతా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ పార్సిళ్లు, ఆహారం, ఇతర వస్తువులను వినియోగదారులకు చేరవేసే గిగ్ వర్కర్లకు కనీస సౌకర్యాలు అందించాలన్న ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విశ్రాంతి తీసుకునేందుకు స్థలం, మొబైల్ ఫోన్ల చార్జింగ్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సదుపాయాలను ఇక్కడ కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.ముఖ్యంగా ఇది అమెజాన్‌కు చెందిన డెలివరీ సిబ్బందికే పరిమితం కాదని, స్విగ్గీ, బ్లింకిట్, జొమాటో తదితర సంస్థలకు చెందిన గిగ్ వర్కర్లు కూడా ఈ సౌకర్యాలను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. దీంతో రోజంతా రోడ్లపై పనిచేసే వేలాది మంది డెలివరీ సిబ్బందికి ఇది ఉపయోగపడే అవకాశముంది.

నగరంలో నాలుగు కేంద్రాలకు ప్రణాళిక

గిగ్ వర్కర్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని శేరిలింగంపల్లి జోన్‌లో మొత్తం నాలుగు 'ఆశ్రయ్' కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టినట్లు కథనంలో పేర్కొన్నారు. గచ్చిబౌలిలో ప్రారంభమైన కేంద్రం ఆ ప్రణాళికలో భాగంగా అందుబాటులోకి వచ్చింది.నగరంలో సుమారు 2.5 లక్షల నుంచి 3 లక్షల మంది వరకు డెలివరీ రంగంలో పనిచేస్తున్నట్లు అంచనా ఉందని కథనంలో పేర్కొన్నారు. ట్రాఫిక్, ఎండ, వర్షం మధ్య గంటల తరబడి రోడ్లపై తిరిగే వీరికి విశ్రాంతి కేంద్రాలు అవసరమనే అభిప్రాయం చాలాకాలంగా ఉంది. గిగ్ వర్కర్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి కేంద్రాలను ప్రధాన డెలివరీ హబ్‌లు, వాణిజ్య ప్రాంతాల్లో మరింత విస్తరించాలనే అవసరం కనిపిస్తోంది.

విశ్రాంతి కేంద్రం మాత్రమే కాదు.. సంక్షేమానికి తొలి అడుగు


డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ఆధారిత డెలివరీ సేవలు నగర జీవనంలో కీలకంగా మారాయి. కానీ ఆ వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న గిగ్ వర్కర్లకు పని మధ్యలో కూర్చునేందుకు చోటు, మంచినీరు, మరుగుదొడ్డి వంటి కనీస సౌకర్యాలే చాలాచోట్ల అందుబాటులో ఉండవు. ఈ నేపథ్యంలో గచ్చిబౌలిలో ఏర్పాటైన 'ఆశ్రయ్' కేంద్రం వారికి కొంత ఊరట కలిగించనుంది. ఇదే తరహా కేంద్రాలు నగరంలోని ఇతర ప్రాంతాల్లోనూ వేగంగా అందుబాటులోకి వస్తే వేలాది మంది గిగ్ వర్కర్లకు ప్రయోజనం చేకూరనుంది.

ఫార్ములా-ఈ కేసు: కేటీఆర్‌కు బిగ్ షాక్.. పాస్‌పోర్ట్ జప్తునకు కోర్టు ఆదేశం!

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫార్ములా-ఈ రేసు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావుకు ఏసీబీ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కేటీఆర్‌తో పాటు మరో ముగ్గురి పాస్‌పోర్టులను తక్షణమే తాత్కాలికంగా జప్తు (ఇంపౌండ్) చేయాలంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కోర్టు హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్టు కార్యాలయాన్ని (ఆర్‌పీవో) ఆదేశించింది. ఈ మేరకు న్యాయస్థానం ఆర్‌పీవోకు అధికారికంగా లేఖ రాసింది. కోర్టు ఆదేశాలతో ఈ కేసు మరోసారి రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా-ఈ రేసులో నిబంధనలకు విరుద్ధంగా రూ.55 కోట్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలు వెల్లువెత్తాయి.

ఓటుకు నోటు కేసు: సీఎం రేవంత్ రెడ్డికి ఊరట



ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

రూ. 50 లక్షల ఈడీ అటాచ్‌మెంట్‌ను రద్దు చేసిన అప్పిలేట్ ట్రైబ్యునల్

డబ్బు ఏసీబీ అధీనంలో ఉన్నందున జప్తు చెల్లదని తీర్పు

రేవంత్ రెడ్డి సహా మరో ముగ్గురికి అనుకూలంగా ఉత్తర్వులు

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

2015 నాటి సంచలనాత్మక 'ఓటుకు నోటు' కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారీ ఊరట లభించింది. ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జారీ చేసిన రూ. 50 లక్షల ఆస్తుల జప్తు (అటాచ్‌మెంట్) ఉత్తర్వులను అప్పిలేట్ ట్రైబ్యునల్ రద్దు చేసింది. రేవంత్ రెడ్డితో పాటు ఈ కేసులోని ఇతర నిందితులకు కూడా అనుకూలంగా ఈ తీర్పు వెలువడింది.జస్టిస్ మునీశ్వర్ నాథ్ భండారీ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నెల 14న ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కేసులో స్వాధీనం చేసుకున్న రూ. 50 లక్షల నగదును ఇప్పటికే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సీజ్ చేసి, ట్రయల్ కోర్టులో జమ చేసిందని పిటిషనర్లు తమ వాదనలు వినిపించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ట్రైబ్యునల్, వివాదాస్పద నగదు ఇప్పటికే కోర్టు అధీనంలో ఉన్నప్పుడు, దానికి సమానమైన మరో మొత్తాన్ని మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద జప్తు చేయడం చెల్లదని స్పష్టం చేసింది. నిందితులు ఆ ఆస్తులను బదిలీ చేసే అవకాశం లేనందున ఈడీ అటాచ్‌మెంట్ అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది.2015లో రేవంత్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, ఎమ్మెల్సీ ఎన్నికల వేళ ఈ కేసు నమోదైంది. నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ. 5 కోట్ల ఒప్పందంలో భాగంగా రూ. 50 లక్షల అడ్వాన్స్ ఇవ్వజూపారనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. ఆ రూ.50 లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు ఏసీబీ తెలిపింది. ఈ ఏసీబీ కేసును ఆధారంగా చేసుకునే ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి ఆస్తులను అటాచ్ చేసింది. ఈడీ అటాచ్‌మెంట్‌ను ఖరారు చేస్తూ 2022లో వెలువడిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, వేం కృష్ణ కీర్తన్, రుద్ర శివకుమార్, ఉదయ్ సింహా, బిషప్ హ్యారీ సెబాస్టియన్ అప్పిలేట్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా వారికి అనుకూలంగా తీర్పు వెలువడింది.

తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

నాలుగేళ్ల నిరంతర విద్య నిబంధన తప్పనిసరి అని పునరుద్ఘాటన

స్థానికతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం

రాష్ట్రపతి ఉత్తర్వులను, తెలంగాణ జీవోను సమర్థించిన న్యాయస్థానం

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో స్థానికత (లోకల్ స్టేటస్) అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. ఈ నిబంధన ఏకపక్షంగా ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రాష్ట్రపతి ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది.జెల్లా అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్ల పాటు తెలంగాణలో విద్యాభ్యాసం చేసి ఉండాలన్న నిబంధనను పిటిషనర్ సవాల్ చేశారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత జీవోను సమర్థించింది.ఎంబీబీఎస్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు స్థానిక రిజర్వేషన్ పొందాలంటే, విద్యార్థి క్వాలిఫైయింగ్ పరీక్షకు ముందు కనీసం నాలుగేళ్ల పాటు తెలంగాణలోనే చదివి ఉండాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం వెలువరించిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, దానిని న్యాయస్థానం పునరుద్ఘాటించింది.ఈ తీర్పుతో తెలంగాణలో స్థానికతకు సంబంధించిన నిబంధనలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినట్లయింది. నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాసం అనే నిబంధన చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, దీనిని కచ్చితంగా పాటించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.



హైదరాబాద్‌లో 450 కోట్ల పెట్టుబడి



బిల్ ట్రస్ట్' గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు
కొత్తగా వేయి మందికి ఉద్యోగాలు
2,600 మంది బీ2బీ సరఫరాదారులు, 14 మిలియన్ల కొనుగోలుదారులకు సేవలు
లాంఛనంగా ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

జాతీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల()(జీసీసీ) ఏర్పాటుకు హైదరాబాద్‌ను తమ గమ్యస్థానంగా ఎంచుకుంటున్నాయి. తాజాగా ఈ జాబితాలో ప్రముఖ బిజినెస్ టూ బిజినెస్(బీ2బీ) క్యాష్ జనరేషన్ ప్లాట్‌ఫాం 'బిల్ ట్రస్ట్ కూడా చేరింది. మాదాపూర్ రహేజా మైండ్ స్పేస్‌లో 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.450 కోట్ల పెట్టుబడి అంచనా వ్యయంతో అభివృద్ధి చేసిన 'బిల్ ట్రస్ట్ టెక్నాలజీ సెంటర్'ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు) సోమవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనతికాలంలోనే హైదరాబాద్ జీసీసీలకు హబ్‌గా మారిందన్నారు. గతేడాది 75 కు పైగా కొత్త జేసీసీలు ఇక్కడ ప్రారంభమయ్యాయని... ఇది దేశంలోనే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది 100 జీసీసీలను ప్రారంభించాలని లక్ష్యం గా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్‌లకు మాత్రమే పరిమితం చేయకుండా... గ్లోబల్ వాల్యూ సెంటర్లుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఏఐ-ఫస్ట్ జీసీసీని ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన 'బిల్ ట్రస్ట్'కు రాష్ట్ర ప్రభు త్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్థ 2,600 మంది బీ2బీ సరఫరాదారులు, 14 మిలియన్లకు పైగా కొనుగోలుదారులకు సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ సంస్థ గ్లోబల్ ఆపరేషన్స్, టెక్నాలజీ, ఆర్ అండ్ డీ విభాగాల అనుసంధానంలో ఈ టెక్నాలజీ సెంటర్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఇక్కడ దశలవారీగా కొత్తగా వేయి మంది హై స్కిల్ వర్క్ ఫోర్స్‌కు ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నా రు.హైదరాబాద్‌లో టెక్ ట్యాలెంట్‌కు కొదవ లేద ని, వారిని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చి దిద్దేందుకు రాష్ట్రంలోని ప్రముఖ విద్యా సంస్థలు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, టాస్క్, టీ తదితర సంస్థలతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని బిల్ ట్రస్ట్ ప్రతినిధులను మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బిల్ ట్రస్ట్ సీఈఓ గ్రాంట్ హల్లరాన్, ఇండియా జీసీసీ కంట్రీ హెడ్ ఫర్హాద్ హెచ్. బారియా తదితరులు పాల్గొన్నారు.

సినిమాకు ముందు 22 నిమిషాల యాడ్స్..



యాడ్స్ ఎక్కువ వేశారని.. థియేటర్‌కు భారీ జరిమానా
22 నిమిషాల పాటు వాణిజ్య ప్రకటనల ప్రదర్శన
వినియోగదారుల కమిషన్ కీలక తీర్పు
ప్రేక్షకుడికి రూ.25 వేలు, సంక్షేమ నిధికి రూ.50 వేలు చెల్లించాలని ఆదేశం

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

సినిమా ప్రదర్శనకు ముందు సుదీర్ఘంగా వాణిజ్య ప్రకటనలు ప్రదర్శించి, ప్రేక్షకులకు అసౌకర్యం కలిగించిన హైదరాబాద్‌లోని ఒక థియేటర్‌కు జిల్లా వినియోగదారుల కమిషన్ భారీ జరిమానా విధించింది. బాధితుడికి చెల్లించాల్సిన పరిహారంతో పాటు జరిమానా రూపంలో మొత్తం రూ. 75,000 చెల్లించాలని ఆదేశిస్తూ కీలక తీర్పు వెలువరించింది. ఒక ప్రేక్షకుడు చేసిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. 2025 జూన్‌లో ఒక వ్యక్తి తన స్నేహితుడితో కలిసి 'కుబేర' సినిమాను వీక్షించేందుకు సదరు థియేటర్‌కు వెళ్లారు. రాత్రి 10:35 గంటలకు సినిమా ప్రారంభం కావాల్సి ఉండగా, వారు 10:30 గంటలకే తమ సీట్లలో కూర్చున్నారు. అయితే, థియేటర్ యాజమాన్యం రాత్రి 10:52 గంటల వరకు, అంటే సుమారు 22 నిమిషాల పాటు వాణిజ్య ప్రకటనలు, ఇతర సినిమాల ట్రైలర్లను ప్రదర్శించింది. అనంతరం పబ్లిక్ సర్వీస్ ప్రకటనలు వేసి అసలు సినిమాను ఆలస్యంగా ప్రారంభించింది.సినిమా ప్రారంభంలో జరిగిన ఈ జాప్యంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సదరు ప్రేక్షకుడు జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన కమిషన్, ఫిర్యాదుదారుడికి కలిగిన మానసిక ఆవేదనకు, అసౌకర్యానికి నష్టపరిహారంగా రూ. 25,000 చెల్లించాలని థియేటర్ యాజమాన్యాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, ఇటువంటి అనుచిత వ్యాపార ధోరణులు పునరావృతం కాకుండా ఉండేందుకు జిల్లా వినియోగదారుల సంక్షేమ నిధికి మరో రూ. 50,000 జమ చేయాలని స్పష్టం చేసింది.వాణిజ్య ప్రకటనల ద్వారా అదనపు ఆదాయం పొందేందుకే థియేటర్ యాజమాన్యం ఉద్దేశపూర్వకంగా సినిమాను ఆలస్యం చేసిందని కమిషన్ అభిప్రాయపడింది. ఈ జాప్యం కారణంగా ఫిర్యాదుదారుడు తన ఇంటికి నిర్దేశిత సమయం కంటే గంట ఆలస్యంగా, అంటే వేకువజామున 3 గంటలకు చేరుకోవాల్సి వచ్చిందని పేర్కొంది. ప్రకటనలు ప్రదర్శించడం తమ వ్యాపార హక్కు అని థియేటర్ తరపున చేసిన వాదనను కమిషన్ ఈ సందర్భంగా తోసిపుచ్చింది.

సీఈసీ జ్ఞానేశ్ రాజీనామా చేయాలి



నెక్లెస్‌రోడ్‌లో కాంగ్రెస్ నేతల నిరసన
రాష్ట్ర ఎన్నికల కార్యాలయం వరకు ర్యాలీ
సీఈసీకి వినతిపత్రం అందజేసిన పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్
బీజేపీకి తొత్తుగా వ్యవహరిస్తున్న సీఈసీ జ్ఞానేశ్‌కుమార్
పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ ధ్వజం
రాహుల్ గాంధీ హెచ్చరించిన ఓట్ల చోరీ నిజమైంది
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్((సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేపట్టింది. ఏఐసీసీ పిలుపు మేరకు సోమవారం పీసీసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు , కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. అక్కడి నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ప్రపంచ పటాలు పరిశీలించండిఈ ధర్నాలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్(మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్‌తో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితా సవరణపై స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డికి పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్‌తో పాటు పార్టీ నేతలు వినతిపత్రం అందజేశారు. సీఈసీ రాజీనామా చేయాలని, 'సర్'లో లోపాలను సవరించి, అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకుండా చూడాలని వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ, బీజేపీకి తొత్తుగా వ్యవహరిస్తున్న సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సంఘం స్వతంత్ర వ్యవస్థలో పారదర్శకత ఉండాలని.. కానీ ప్రస్తుతం ఈసీ పక్షపాతంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దేశ స్వాతంత్ర్య చరిత్రలో ఇంతటి హీనానికి పాల్పడిన సీఈసీ మరొకరు లేరని అన్నారు. పలు రాష్ట్రాల్లో సర్ పేరుతో గెలవాల్సిన పార్టీ గెలవకుండా ఈసీ కుట్రలు చేసిందని ఆయన ఆరోపించారు. సర్ వల్లే బీహార్‌లో ఆర్జేడీ, పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ పార్టీలో ఓటమి చెందాయని తెలిపారు. మీనాక్షీనటరాజన్ సీటు చోరీ కూడా చేశారని ఆయన మండిపడ్డారు. కొన్నేళ్లుగా దేశంలో ఓట్ల చోరీ, సీట్ల చోరీ జరుగుతోందని అన్నారు. మోదీ, అమిత్‌షాలకు ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేదని, ఎప్పటికీ బీజేపీయే అధికారంలో ఉండాలని వారు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. నియంతలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, అమిత్ షాకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న పోరాటానికి ప్రజాస్వామ్య శక్తులన్నీ కలిసిరావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.దేశంలో గత కొన్నేళ్లుగా కుట్రపూరితంగా పౌరుల ఓటు హక్కును కాలరాస్తూ 'ఓట్ల చోరీ' జరుగుతోందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పదే పదే చేసిన హెచ్చరికలు నేడు నిజమని తేలిపోయాయని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ పేరుతో పౌరుల ఓట్లను తొలగిస్తున్న తీరుపై ఇతర కమిషనర్లే స్వయంగా అంగీకరించడం దేశ ప్రజాస్వామ్యానికి పట్టిన దురదృష్టకర పరిణామమని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రాజ్యాంగాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడటానికి రాహుల్ గాంధీ మొదటినుంచీ పోరాడుతున్నారని ప్రత్యేకంగా గుర్తుచేశారు.ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను నేడు స్వయంగా ఎన్నికల కమిషనర్లే ఒప్పుకోవాల్సి వచ్చిందని, ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన ఓటు హక్కునే కాలరాస్తే ఇక ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని విశ్వసించే రాజకీయ పార్టీలన్నీ విభేదాలను పక్కనపెట్టి కాంగ్రెస్‌తో చేతులు కలపాలని, రాజ్యాంగంపై నమ్మకం లేని వారు మాత్రమే ఈ ఉద్యమానికి దూరంగా ఉంటున్నారని విమర్శించారు. భారత ప్రజాస్వామ్యంపై, పౌరుల హక్కులపై కాంగ్రెస్‌కు సంపూర్ణ విశ్వాసం ఉందని, ప్రతీ పౌరుడికీ వారి ఓటు హక్కు దక్కేంత వరకు పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు.సర్ పేరిట 70ఏళ్ల ప్రజాస్వామ్య స్ఫూర్తిని కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అపహాస్యం చేస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాలు ఇప్పటికే అనేక ఆధారాలను బహిర్గతం చేశాయని గుర్తుచేశారు. పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నా జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయడం లేదని ఆక్షేపించారు. ఇప్పటికైనా ఆయన తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నెక్లెస్ రోడ్డులో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ర్యాలీని ప్రారంభించారు. సర్ ప్రభావం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉండదని మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్‌అన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నికలో దిమ్మతిరిగే ఫలితం వస్తుందని చెప్పారు. ఉపఎన్నిక ఫలితం ఎవడు కొడితే మైండ్ బ్లాక్ అవుతుందో అలా ఉంటుందని దానం పేర్కొన్నారు. ఈసీని అడ్డం పెట్టుకొని బీజేపీ ఓటు చోరీ చేస్తోందని, ఎంపీ ఎన్నికలో కిషన్‌రెడ్డి ఓటు చోరీతోనే గెలిచారని ఆరోపించారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఈసీ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలని కోరారు.

నవంబర్ నుంచి రాజీవ్ యువ వికాసం



ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ
కలెక్టర్ల సమక్షంలో అర్హుల ఎంపిక
బీసీ, ఈబీసీ విద్యార్థుల ఖాతాల్లో రూ. 450 కోట్ల స్కాలర్‌షిప్‌లు జమ
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో బీసీ సంక్షేమ పథకాల అ మలుకు) ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇ స్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క) స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షే మ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉన్నతి కల్పించే లక్ష్యం తో రూపొందించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని నవంబర్ నుంచి ప్రారంభించనున్నట్లు భట్టి వెల్లడించారు. ప్రపంచ పటాలు పరిశీలించండిఇప్పటికే ఈ పథకానికి సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ల సమక్షంలో పారదర్శ కంగా పరిశీలించి అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖపై సోమవా రం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్(), ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బాలామాయదేవి, ఎంజేపీ సెక్రటరీ సైదులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ డబ్బులు విడుదల

ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ నిధులను నేరుగా బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనా ర్టీ విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకే జమ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు. ఈ నూతన విధానం ద్వారా ఇప్పటి వరకు బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని బీసీ, ఈబీసీకి చెం దిన 1.30 లక్షల మంది విద్యార్థులకు రూ.450 కోట్ల నిధులను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను సైతం ఏ నెలకు ఆ నెల ఖచ్చితంగా విద్యార్థుల ఖాతాల్లోనే జమచే యాలని అధికారులను కాటమయ్య కిట్ల కోసం రూ. 60కోట్లుగీత కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'కాటమయ్య రక్షణ కవచాలు' పథకం కింద ఇప్పటివరకు 50 వేల మందికి కిట్స్ మం జూరు కాగా, ఇప్పటికే 40 వేల కిట్లను అం దించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మరో 10 వేల మందికి కూడా శిక్షణ పూర్తయ్యాక కాటమయ్య రక్షణ కవచం కిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ పథకం కోసం మొత్తం 60 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు.


ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తుల గడువు పెంపు

మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ) గురుకులాల్లో ఉన్న పెండింగ్ బిల్లులను త్వరలోనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఈ ఏడాది ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద మొదటి, రెండవ విడతల రూపంలో 180 మంది విద్యార్థులకు 18 కోట్ల 40 లక్షల నిధులను విడుదల చేశామని వివరించారు. అర్హులైన విద్యార్థులందరికీ అవకాశం కల్పించేందుకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువును అక్టోబర్ 15 వరకు పొడిగిస్తున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.

తిరుమలలో లోకేశ్, సింగపూర్ మంత్రి షణ్ముగం... కలిసి శ్రీవారి దర్శనం







తిరుమలకు వచ్చిన సింగపూర్ మంత్రికి లోకేశ్ ఆతిథ్యం
ఇరువురికీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన టీటీడీ అధికారులు
దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితుల ఆశీర్వచనం

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, సింగపూర్ హోంమంత్రి కే షణ్ముగం మంగళవారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని కలిసి దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనం కోసం సోమవారం రాత్రే తిరుమల చేరుకున్న సింగపూర్ మంత్రికి, మంత్రి లోకేశ్ ఘన స్వాగతం పలికారు.మంగళవారం ఉదయం షణ్ముగంతో కలిసి లోకేశ్ శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద వారికి టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వారికి వేదాశీర్వచనం అందించారు. టీటీడీ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. అంతకుముందు సోమవారం రాత్రి మంత్రి లోకేశ్ తిరుపతి విమానాశ్రయానికి చేరుకోగా, స్థానిక టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనకు స్వాగతం పలికారు.

ఔట్‌సోర్సింగ్‌పై సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు..
ఏపీ ప్రభుత్వానికి చురకలు



కోర్టుల్లో ఔట్‌సోర్సింగ్ నియామకాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం
సీఎస్ పోస్టునూ ఔట్‌సోర్సింగ్‌కు ఇస్తారా? అని ప్రభుత్వానికి ప్రశ్న
113 మంది సిబ్బందిని క్రమబద్ధీకరించాలన్న పిటిషన్‌పై విచారణ
రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ఏపీ ప్రభుత్వానికి ఆదేశం

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)


ఆంధ్రప్రదేశ్‌లోని ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టుల్లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన సిబ్బందిని నియమించడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) పదవిని కూడా ఇలాగే ఔట్‌సోర్సింగ్‌కు ఇస్తారా? అని జస్టిస్ అర్వింద్ కుమార్ ప్రశ్నించారు. కోర్టుల్లో పనిచేస్తున్న 113 మంది తాత్కాలిక సిబ్బంది తమ సేవలను క్రమబద్ధీకరించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం ధర్మాసనం విచారణ చేపట్టింది.పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపిస్తూ, రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో ఇటువంటి ఉద్యోగులను క్రమబద్ధీకరించిన విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఒకే జీవో కింద నియమితులైన వారందరికీ సమాన న్యాయం జరగాలని కోరారు. దీనిపై స్పందించిన జస్టిస్ అర్వింద్ కుమార్ ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. “ఈ పోస్టులను ఎందుకు ఔట్‌సోర్సింగ్‌కు ఇవ్వాలి? కేవలం ఫ్యూన్లు, డ్రైవర్ల పోస్టులను మాత్రమే కదా ఆ పద్ధతిలో భర్తీ చేయాలి. వీరంతా 15 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ విధానం ఇందుకు అనుకూలంగా లేకపోతే, దానిని మార్చండి” అని సూచించారు.ఇప్పటికే కొందరిని క్రమబద్ధీకరించి, మిగిలిన వారి పట్ల వివక్ష చూపడం ఏమాత్రం సరికాదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. చిరుద్యోగుల సేవలను క్రమబద్ధీకరిస్తే వారి జీవితాలు స్థిరపడతాయని, మహిళా ఉద్యోగుల వివాహాలకు కూడా మార్గం సుగమమవుతుందని మానవతా దృక్పథంతో పేర్కొన్నారు.ఈ అంశంపై రెండు వారాల్లోపు తగిన నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, హైకోర్టుకు ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణ సమయానికి ఒక ముసాయిదా విధానంతో హాజరు కావాలని ఆదేశిస్తూ, విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

తిరుమల వెంకన్నకు నిన్న భారీగా హుండీ ఆదాయం

ఆదివారం నాడు శ్రీవారి హుండీకి రూ. 5.07 కోట్ల భారీ ఆదాయం
నిన్న స్వామివారిని దర్శించుకున్న 83 వేల మందికి పైగా భక్తులు
నేడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు నిండి శిలాతోరణం వరకు క్యూలైన్లు
సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతుందని అంచనా

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి వారి హుండీకి భక్తులు భారీగా కానుకలు సమర్పించారు. తిరుమలలో నిన్న (ఆదివారం) ఒక్కరోజే శ్రీవారి హుండీ ఆదాయం రూ. 5.07 కోట్లుగా నమోదైనట్లు తిరుమల తిరుపతి



దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. వారాంతపు సెలవు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఈ స్థాయిలో ఆదాయం సమకూరింది.టీటీడీ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 27వ తేదీన మొత్తం 83,578 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 31,137 మంది భక్తులు మొక్కులు చెల్లించుకుని తలనీలాలు సమర్పించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా రికార్డు స్థాయిలో 4.39 లక్షల లడ్డూలను విక్రయించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, దాదాపు 2.88 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో 3,631 మందికి వైద్య సేవలు అందించినట్లు టీటీడీ పేర్కొంది.భక్తుల రద్దీ సోమవారం ఉదయం కూడా కొనసాగుతోంది. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపల శిలాతోరణం వరకు విస్తరించాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తిరుమలకు యాత్ర ప్రణాళిక చేసుకునేవారు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచిస్తున్నారు.

చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం..



చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలని పవన్ కల్యాణ్ ఆదేశం
ఆపరేషన్ కోసం ముసలమడుగు నుంచి కుంకీ ఏనుగులను తీసుకురావాలని సూచన
పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం
మానవ-ఏనుగు ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. సోమవారం పడిపుట్లబైలు సమీపంలో ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.గత 15 రోజులుగా 11 ఏనుగులతో కూడిన గుంపు, దాని నుంచి విడిపోయిన మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుండ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో సంచరిస్తున్నాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏనుగులు వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు ఏనుగులు చిత్తూరు వైపు కదులుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏనుగుల సంచారం వల్ల పాకాల, పులిచెర్ల, చంద్రగిరి మండలాల ప్రజలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మానవ–ఏనుగు ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. “ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అటవీ, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ శాఖలు, హనుమాన్ బృందాలు సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయి బృందాలు నిరంతరం నిఘా ఉంచి, ప్రమాదం పొంచి ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి” అని ఆయన స్పష్టం చేశారు.ఏనుగుల వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకుంటూనే, ఏనుగులను సురక్షితంగా తిరిగి అటవీ ప్రాంతంలోకి మళ్లించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల భద్రత, పంటల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఉద్ఘాటించారు

విజయవాడ సీఐ అలీ మృతిలో కొత్త కోణం..

విజయవాడ సీఐ షేక్ అహ్మద్ అలీ మృతిపై అనుమానాస్పద మృతిగా కేసు
నిరసనకారులు తోయడం వల్లే ఆయన కిందపడ్డారని కానిస్టేబుల్ ఫిర్యాదు
కింద పడ్డాకే శ్వాస ఇబ్బందులు తలెత్తి గుండెపోటు వచ్చిందని వెల్లడి
కానిస్టేబుల్ సుధాకర్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

విజయవాడలో బందోబస్తు విధుల్లో అస్వస్థతకు గురై మరణించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) షేక్ అహ్మద్ అలీ (54) మృతి కేసు అనూహ్య మలుపు తిరిగింది. ఇది సహజ మరణం కాదని, తోపులాటలో ఆయన కిందపడిపోవడమే మృతికి కారణమని తోటి సిబ్బంది ఆరోపించడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కానిస్టేబుల్ సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యనారాయణపురం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

తోపులాట వల్లే మరణం?

విజయవాడలో సచివాలయ ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో బందోబస్తు విధుల్లో ఉన్న సీఐ అలీని ఆందోళనకారులు నెట్టేశారని, ఈ తోపులాటలో ఆయన కిందపడిపోయారని కానిస్టేబుల్ సుధాకర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కిందపడిన తర్వాత ఆయనకు తీవ్రమైన శ్వాస ఇబ్బందులు తలెత్తాయని, ఆ తర్వాతే గుండెపోటుకు గురయ్యారని తెలిపారు. ఈ ఫిర్యాదుతో సీఐ మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఘటన జరిగిన తీరుపై విచారణ ప్రారంభించారు.

అంతకుముందు ఏం జరిగిందంటే..

ఆదివారం స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల నిరసనల నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం మాములుగా ఉండదు: దానం నాగేంద

ఖైరతాబాద్ ఉపఎన్నికలో నిర్ణయాత్మక ఫలితం వస్తుందని దానం జోస్యం
ఈసీని వాడుకుని బీజేపీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని విమర్శ
సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్
ఉపఎన్నికలో పోటీకి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన దానం



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్, నియోజకవర్గంలో జరగబోయే ఉపఎన్నికపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలో వచ్చే తీర్పు నిర్ణయాత్మకంగా ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.ఈ సందర్భంగా దానం నాగేందర్, బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ 'ఓట్ల దొంగతనం' చేస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో ఇదే జరిగిందని విమర్శించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఖైరతాబాద్ సీటు ఫలితాన్ని ఏమాత్రం ప్రభావితం చేయలేదని ఆయన స్పష్టం చేశారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని దానం డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరపాలని కోరారు.పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దానం నాగేందర్‌పై అనర్హత వేటును సుప్రీంకోర్టు సమర్థించడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ ఉపఎన్నికలో పోటీకి తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన ఇప్పటికే ప్రకటించారు.

తెలంగాణలో 41 కొత్త బార్లకు గ్రీన్ సిగ్నల్..



తెలంగాణలో కొత్త బార్ అండ్ రెస్టారెంట్లకు నోటిఫికేషన్ జారీ
దరఖాస్తుకు లక్ష రూపాయల నాన్-రిఫండబుల్ ఫీజుగా నిర్ణయం
అక్టోబర్ 12 వరకు దరఖాస్తుల స్వీకరణ, 16న లాటరీ ద్వారా కేటాయింపు
కొత్త బార్ల ద్వారా ప్రభుత్వానికి రూ.14.62 కోట్ల వార్షిక ఆదాయం అంచనా

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 14, ఇతర మున్సిపాలిటీల్లో 27 బార్ల ఏర్పాటు

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో కొత్తగా 41 బార్ అండ్ రెస్టారెంట్ల (2బీ) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆదివారం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరితో కూడిన తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలో 14, రాష్ట్రంలోని ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో 27 బార్లకు లైసెన్సులు మంజూరు చేయనున్నారు.ఆసక్తి ఉన్నవారు ఒక్కో దరఖాస్తుకు లక్ష రూపాయల నాన్-రిఫండబుల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. నేటి నుంచి అక్టోబర్ 12 వరకు ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య దరఖాస్తులు స్వీకరిస్తారు. అక్టోబర్ 16న ఉదయం 11 గంటలకు లాటరీ పద్ధతిలో విజేతలను ఎంపిక చేస్తారు. ఎంపికైన వారు లైసెన్స్ తీసుకోకపోతే లేదా నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.5 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.ప్రాంతాన్ని బట్టి వార్షిక బార్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను (బీఈటీ) నిర్ణయించారు. టీసీయూఆర్ పరిధిలోని బార్లకు రూ.44 లక్షలు, బోధన్ వంటి కొన్ని ప్రాంతాలకు రూ.42 లక్షలు, మిగిలిన మున్సిపాలిటీల్లో రూ.30 లక్షలుగా రుసుము ఖరారు చేశారు. ఈ 41 కొత్త బార్ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఏటా సుమారు రూ.14.62 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారుఈ నోటిఫికేషన్ ద్వారా దేవరకద్ర, ఎల్లంపల్లి, మద్దూరు, గుమ్మడిదల వంటి ప్రాంతాల్లో తొలిసారిగా బార్లు ఏర్పాటవుతున్నాయి. వీటితో పాటు చేవెళ్ల, మొయినాబాద్, కొడంగల్, పరిగి, అశ్వరావుపేట, కల్లూరు, మక్తల్, నర్సంపేట, స్టేషన్ ఘన్‌పూర్, ములుగు వంటి పలు మున్సిపాలిటీల్లోనూ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా సుమారు 1,185 బార్లు ఉండగా, ఒక్క హైదరాబాద్‌లోనే 657 బార్లు ఉన్నాయి.

ఫేస్‌బుక్‌లో మహిళతో పరిచయం... రూ.14.61 కోట్లు పోగొట్టుకున్న హైదరాబాద్ డాక్టర్!


హైదరాబాద్ వైద్యుడిని మోసం చేసిన ఫేస్‌బుక్ స్నేహితురాలు
నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లో పెట్టుబడి పేరుతో భారీ మోసం
విడతలవారీగా రూ.14.61 కోట్లు బదిలీ చేయించుకున్న సైబర్ నేరగాళ్లు
విత్‌డ్రాకు ప్రయత్నించగా ట్యాక్స్ పేరుతో మరో రూ.7.5 కోట్లు డిమాండ్
తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో దర్యాప్తు, 40 ఖాతాలకు డబ్బు మళ్లింపు



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

ఫేస్‌బుక్‌లో పరిచయమైన మహిళ మాయమాటలు నమ్మి, నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లో పెట్టుబడి పెట్టిన ఓ దంత వైద్యుడు ఏకంగా రూ.14.61 కోట్లు పోగొట్టుకున్నారు. తెలంగాణలో ఇప్పటివరకు ఒక వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని జరిగిన అతిపెద్ద సైబర్ మోసాల్లో ఒకటిగా ఈ ఘటన నిలిచింది. బాధితుడు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ)ని ఆశ్రయించడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ప్రాంతానికి చెందిన 44 ఏళ్ల దంత వైద్యుడికి ఆగస్టు 27న ఫేస్‌బుక్ మెసెంజర్‌లో 'మోనికా మాధవ్' అనే పేరుతో ఒక మహిళ పరిచయమైంది. తాను చెన్నైకి చెందిన దానినని, విడాకుల ప్రక్రియలో ఉన్నానంటూ సానుభూతి పొందింది. ఆ తర్వాత తనను టెలిగ్రామ్‌లో సంప్రదించాలని కోరి, తాను ట్రేడింగ్ ద్వారా రోజూ రూ.4-5 లక్షలు సంపాదిస్తున్నట్లు నమ్మబలికింది. ఆమె మాటలు నమ్మిన వైద్యుడితో ఎఎఎఖితీనెవ్‌ంశ్రీన.ఎశీఎ అనే నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్‌లో ఖాతా తెరిపించి, ఆధార్ వివరాలు అప్‌లోడ్ చేయించింది.నమ్మకం కుదిర్చేందుకు, సెప్టెంబర్ 3న వైద్యుడు పెట్టిన రూ.30 లక్షల పెట్టుబడికి రూ.8.6 లక్షలు లాభం వచ్చినట్లు సైట్‌లో చూపించారు. అందులో నుంచి రూ.85,000 విత్‌డ్రా చేసుకునేందుకు కూడా అనుమతించడంతో అతనికి అనుమానం రాలేదు. ఇదే అదనుగా, ఇద్దరం కలిసి రూ.10 కోట్లు పెట్టుబడి పెడదామని ఆమె ప్రతిపాదించింది. దీంతో వైద్యుడు తన వద్ద ఉన్న డబ్బుతో పాటు, అప్పులు చేసి విడతల వారీగా మొత్తం రూ.14.51 కోట్లు డిపాజిట్ చేశాడు. ఆయన ఖాతాలో మొత్తం లాభం రూ.34 కోట్లు ఉన్నట్లు సైట్‌లో కనిపించింది.ఆ డబ్బును విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నించగా, ఆప్షన్ పనిచేయలేదు. డబ్బు రావాలంటే పన్నుల కింద రూ.7.5 కోట్లు చెల్లించాలని సైబర్ కేటుగాళ్లు డిమాండ్ చేశారు. అదే సమయంలో మోనికా తన కాంటాక్ట్‌లను బ్లాక్ చేసి అదృశ్యమవడంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటనపై ఐటీ చట్టంలోని సెక్షన్ 66-డీతో పాటు భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బాధితుడు 91 సార్లు డబ్బు బదిలీ చేసినట్లు, ఆ మొత్తం 10 రాష్ట్రాల్లోని 40 బ్యాంకు ఖాతాలకు మళ్లినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. టీజీసీఎస్‌బీ అధికారులు ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

విలాసాలే కొంపముంచాయి..



ఏసీబీ దృష్టిలో పడిన లక్ష్మీ భాస్కర్ విలాసవంతమైన జీవనశైలి
రోజుకో ఖరీదైన కారు, విదేశీ పర్యటనలతో డాక్టర్ బిజీబిజీ
గతంలో ఉద్యోగం కోల్పోయినా మళ్లీ చేరి అవినీతి బాగోతం
రూ.6 కోట్లకు పైగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు గుర్తింపు
లక్ష్మీ భాస్కర్‌కు సహకరించిన సిబ్బంది, బినామీలపై కూడా దర్యాప్తు కొనసాగింపు

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

ఆడంబరమే ఆయన కొంపముంచింది. విలాసవంతమైన జీవనశైలే ఆయనను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు పట్టించింది. రోజూ ఓ కొత్త ఖరీదైన కారులో ఆసుపత్రికి రావడం, తరచూ విదేశీ పర్యటనలకు వెళ్లడం, దేశంలోని లగ్జరీ హోటళ్లు, రిసార్టుల్లో పార్టీలు చేసుకోవడం.. ఇవే నిమ్స్ అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్ అవినీతి బండారాన్ని బయటపెట్టాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఇటీవల అరెస్ట్ అయిన ఆయన కథ, ఆయన జీవనశైలి వల్లే వెలుగులోకి రావడం గమనార్హం.లక్ష్మీ భాస్కర్ విలాసవంతమైన జీవితంపై కొన్నాళ్లుగా ఏసీబీ అధికారులు ఓ కన్నేసి ఉంచారు. ఒక ప్రభుత్వ వైద్యుడికి ఇంతటి సంపద ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో లోతుగా విచారణ చేపట్టారు. 2007 నుంచి ఇప్పటివరకు ఆయన అధికారిక ఆదాయం రూ.2 కోట్లు కాగా, అందులో ఖర్చులు పోను సుమారు రూ.1.05 కోట్లు మిగిలి ఉండాలి. కానీ, ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో ఆయనకు రూ.6.13 కోట్ల విలువైన అక్రమాస్తులు ఉన్నట్లు తేలింది. ఈ ఆస్తుల మార్కెట్ విలువ ఇంకా చాలా రెట్లు అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

గతంలోనూ అవినీతి మరక.. అయినా మారని తీరు

లక్ష్మీ భాస్కర్‌కు అవినీతి మరక అంటడం ఇది మొదటిసారి కాదు. గతంలో నిమ్స్‌లో వైద్యుడిగా పనిచేస్తున్నప్పుడు ఒక రోగి నుంచి డబ్బులు తీసుకుంటూ అప్పటి నిమ్స్ డైరెక్టర్, దివంగత డాక్టర్ కాకర్ల సుబ్బారావుకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయి ఉద్యోగం కోల్పోయారు. అయితే, రాజకీయ పలుకుబడితో ఆయన మళ్లీ నిమ్స్‌లో అడుగుపెట్టడమే కాకుండా, పరిపాలనా విభాగంలో కీలక స్థానానికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే తనకు అవకాశం దొరికిన ప్రతీచోట వసూళ్లకు పాల్పడినట్లు ఏసీబీ విచారణలో వెల్లడైంది.ఒకసారి చేసిన తప్పు నుంచి గుణపాఠం నేర్చుకోకుండా, మరింతగా అవినీతి ఊబిలో కూరుకుపోయిన లక్ష్మీ భాస్కర్.. తన విలాసవంతమైన జీవనశైలితో తానే దొరికిపోయారు. ప్రస్తుతం ఏసీబీ అధికారులు ఆయనకు సహకరించిన ఇతర ఉద్యోగులు, బినామీలపై కూడా దృష్టి సారించి దర్యాప్తును విస్తృతం చేస్తున్నారు.

జగన్ పాలనలో బీసీలకు ద్రోహం: మంత్రి కొల్లు రవీంద్ర



జగన్ పాలనలో బీసీలకు తీవ్ర ద్రోహం జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటన
34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించారని వైసీపీ ప్రభుత్వంపై విమర్శ
బీసీల అభ్యున్నతికి బడ్జెట్‌లో రూ.32,534 కోట్లు కేటాయించామని వెల్లడి
కూటమి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణకు చిత్తశుద్ధితో ఉందని వెల్లడి

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

జగన్ ప్రభుత్వ హయాంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో బీసీలను వెన్నుపోటు పొడిచిన వైసీపీ నాయకులు, ఇప్పుడు దొంగ నాటకాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు.వైసీపీ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా అణగదొక్కే ఉద్దేశంతోనే స్థానిక సంస్థల్లో ఉన్న 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించిందని మంత్రి ఆరోపించారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16,800 మంది బీసీలు తమ రాజకీయ ప్రాతినిధ్యాన్ని కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, తమ ప్రభుత్వం బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించేందుకు చిత్తశుద్ధితో ఉందని, ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి, అందుకు అనుగుణంగా కార్యాచరణను రూపొందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.బీసీల రక్షణ కోసం ప్రత్యేకంగా "బీసీ రక్షణ చట్టాన్ని" తీసుకురానున్నట్లు కొల్లు రవీంద్ర ఈ సందర్భంగా ప్రకటించారు. నారా లోకేశ్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే ఈ చట్టానికి సంబంధించిన ముసాయిదా సిద్ధమైందని ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల అభ్యున్నతి కోసం బడ్జెట్‌లో రూ.32,534 కోట్లను కేటాయించిందని, వారి ఆర్థిక స్వావలంబన కోసం పటిష్ఠమైన చర్యలు తీసుకుంటోందని వివరించారు. జగన్ పాలనలో బీసీలపై దాడులు జరిగినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం మత్స్యకారులు, చేనేత కార్మికులు, వడ్డెరలు వంటి అన్ని వర్గాలకు ప్రత్యేక పథకాల ద్వారా భరోసా కల్పిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

రోజూ కడుపు ఉబ్బరంగా ఉంటోందా? ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త!



ఒకట్రెండు రోజులు ఉబ్బరం ఉంటే సాధారణమే
ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారంతో పాటు కొన్ని పప్పులు,
కూరగాయలతోనూ గ్యాస్ సమస్య
రోజంతా కడుపు ఉబ్బితే మాత్రం జీర్ణ సమస్యలు ఉండే ఛాన్స్
బరువు తగ్గడం, మలంలో రక్తం వంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం జాగ్రత్తపడాల్సిందే!

అప్పుడప్పుడూ కడుపు ఉబ్బరంగా ఉండడం సాధారణమే. ఎక్కువగా తినడం, కూల్‌డ్రింక్స్ తాగడం, పప్పులు, కొన్ని కూరగాయలు తినడం, వేగంగా భోజనం చేయడం వంటి కారణాలతో జీర్ణవ్యవస్థలో గ్యాస్ పెరిగి కడుపు ఉబ్బినట్లు అనిపించొచ్చు. సాధారణంగా కొంతసేపటికి ఈ సమస్య తగ్గిపోతుంది. అయితే రోజూ కడుపు ఉబ్బరంగా ఉండటం, రోజంతా పెరుగుతూ పోవడం లేదా రాత్రికి కూడా తగ్గకపోవడం మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు.

ఎప్పుడు కడుపు ఉబ్బరం సాధారణం?

ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారం జీర్ణమయ్యే సమయంలో సహజంగానే గ్యాస్ ఉత్పత్తి అవుతుంది. పప్పులు, కొన్ని కూరగాయలు, కార్బొనేటెడ్ డ్రింక్స్, ఎక్కువ మోతాదులో ఆహారం తీసుకున్నప్పుడు తాత్కాలికంగా కడుపు నిండినట్లు అనిపించొచ్చు.త్వరగా తినడం, చూయింగ్‌గమ్ నమలడం, స్ట్రా ద్వారా పానీయాలు తాగడం, తింటున్నప్పుడు ఎక్కువగా మాట్లాడటం వల్ల కూడా గాలి ఎక్కువగా మింగే అవకాశం ఉంటుంది.ఏదైనా ఆహారం తిన్న తర్వాత మాత్రమే ఉబ్బరం వచ్చి.. కొంతసేపటికి తగ్గిపోతే సాధారణంగా ఆందోళన అవసరం ఉండదు.

రోజూ ఉబ్బరంగా ఉంటే..

రోజూ కడుపు ఉబ్బరంగా ఉండటం లేదా రోజంతా సమస్య ఎక్కువవుతూ పోవడం వెనుక కొన్ని జీర్ణవ్యవస్థ సమస్యలు ఉండొచ్చు. ముఖ్యంగా.. ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఐబీఎస్), మలబద్ధకం, కొన్ని ఆహార పదార్థాలకు అలర్జీ, ల్యాక్టోజ్ ఇంటాలరెన్స్, సీలియాక్ వ్యాధి, చిన్న పేగులో బ్యాక్టీరియా అధికంగా పెరగడం, ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్, కడుపు ఖాళీ కావడం ఆలస్యమవడం, మలబద్ధకం ఉన్నప్పుడు పేగుల్లో మలం ఎక్కువసేపు ఉండటం వల్ల గ్యాస్ పేరుకుపోయి కడుపుపై ఒత్తిడి, ఉబ్బరం పెరగొచ్చు.

ఈ లక్షణాలు కనిపిస్తే..

కడుపు ఉబ్బరంతో కారణం లేకుండా బరువు తగ్గడం, మలంలో రక్తం కనిపించడం, మలం నల్లగా రావడం, తీవ్రమైన లేదా నిరంతర కడుపునొప్పి, జ్వరం, రక్తహీనత, మింగడంలో ఇబ్బంది, నిద్రలో నుంచి మేల్కొలిపే లక్షణాలు, 50 ఏళ్ల తర్వాత అకస్మాత్తుగా మొదలైన నిరంతర ఉబ్బరం, కుటుంబంలో పెద్దపేగు క్యాన్సర్, సీలియాక్ వ్యాధి లేదా ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ చరిత్ర ఉన్నా వైద్య సలహా తీసుకోవాలి.

ఉబ్బరం తగ్గాలంటే ఏం చేయాలి?

భోజనాన్ని నెమ్మదిగా తినడం, ఆహారాన్ని బాగా నమలడం ద్వారా గాలి మింగడాన్ని తగ్గించవచ్చు. రోజూ శారీరకంగా చురుగ్గా ఉండటం జీర్ణవ్యవస్థ కదలికలకు సహాయపడుతుంది.తగినంత నీరు తాగడం, మలబద్ధకం రాకుండా చూసుకోవడం కూడా ఉపయోగకరం. ఫైబర్‌ను ఒక్కసారిగా ఎక్కువగా పెంచకుండా క్రమంగా పెంచాలి. లేకపోతే గ్యాస్, ఉబ్బరం మరింత పెరిగే అవకాశం ఉంటుంది.
ఏ ఆహారం తీసుకున్న తర్వాత ఉబ్బరం ఎక్కువగా వస్తుందో తెలుసుకోవడానికి ఫుడ్ అండ్ సింప్టమ్ డైరీ మెయింటైన్ చేయడం కూడా ఉపయోగపడుతుంది.

భోజనం చేసిన వెంటనే పండ్లు తినొచ్చా? నిపుణులు చెబుతోంది ఇదే..!

భోజనం తర్వాత పండ్లు తినడం సురక్షితమంటున్న నిపుణులు
కడుపులో పండ్లు కుళ్లిపోతాయన్న ప్రచారానికి ఆధారాలు లేవని స్పష్టీకరణ
జీర్ణక్రియను నెమ్మదింపజేసే పండ్లలోని పీచు పదార్థం
దీంతో ఎక్కువసేపు కడుపు నిండిన భావన
నియంత్రణలో రక్తంలో చక్కెర పెరుగుదల
సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఉబ్బరానికి అవకాశం

భోజనం ముగిసిన వెంటనే యాపిల్, బొప్పాయి.. ఇలా ఏదో ఒక పండు తినడం చాలా ఇళ్లలో అలవాటు. స్వీట్లకు బదులుగా పండ్లు తినడం ఆరోగ్యకరమనే భావనే అందుకు కారణం. అయితే భోజనం చేసిన వెంటనే పండ్లు తింటే కడుపులో అవి కుళ్లిపోతాయని, గ్యాస్ వస్తుందని, జీర్ణక్రియ దెబ్బతింటుందని సోషల్ మీడియాలో ఈ మధ్య ప్రచారం జరుగుతోంది. ఇందులో నిజమెంత?నిపుణుల ప్రకారం ఈ ప్రచారానికి శాస్త్రీయ ఆధారాలు లేవు. మన కడుపులో ఉండే ఆమ్లాల స్థాయి చాలా ఎక్కువగా ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో పండ్లు కుళ్లిపోవడం లేదా పులియడం జరగదని చెబుతున్నారు. భోజనం తర్వాత పండ్లు తింటే అవి కడుపులో కొంతసేపు ఎక్కువగా ఉండొచ్చు. కానీ అది సహజమైన జీర్ణ ప్రక్రియలో భాగమే తప్ప సమస్య కాదని వివరిస్తున్నారు.పండ్లలో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియను కొద్దిగా నెమ్మదింపజేస్తుంది. దీంతో ఎక్కువసేపు కడుపు నిండిన భావన ఉంటుంది. మధ్యలో ఆకలి తగ్గుతుంది. అలాగే రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా కూడా సహాయపడుతుంది.మధుమేహం ఉన్నవారికి కూడా భోజనంతో పాటు లేదా తర్వాత పండ్లు తీసుకోవడం కొన్ని సందర్భాల్లో ప్రయోజనకరంగా ఉండొచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ప్రోటీన్లు, ఆరోగ్యకర కొవ్వులు ఉన్న ఆహారంతో కలిపి పండ్లు తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా ఉండొచ్చు.అయితే అందరికీ ఒకే విధమైన అనుభవం ఉండదు.

పంచదార మానేస్తే ముఖం నాజూగ్గా మారుతుందా?
నిపుణులు ఏమంటున్నారు?



చక్కెర తగ్గించడం వల్ల ముఖం సన్నగా కనిపించవచ్చని నిపుణుల మాట
శరీరంలో నీటిశాతం తగ్గడంతో ముఖంలోని ఉబ్బు తగ్గుతుందని వెల్లడి
ఇది నేరుగా ముఖంలోని కొవ్వును కరిగించదని స్పష్టీకరణ
మొత్తం శరీర బరువు తగ్గితేనే ముఖంలో మార్పు కనిపిస్తుందంటున్న నిపుణులు

పంచదార, తీపి పదార్థాలను పూర్తిగా మానేయడం ద్వారా ముఖం సన్నగా, నాజూగ్గా మారుతుందని, దవడల ఆకృతి మెరుగుపడుతుందని సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ వాదనలో పూర్తి నిజం లేదని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. చక్కెరను తగ్గించడం వల్ల ముఖం సన్నగా కనిపించడానికి పరోక్ష కారణాలు ఉన్నాయే తప్ప, అది నేరుగా ముఖంలోని కొవ్వును కరిగించదని వారు వివరిస్తున్నారుఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో హాస్పిటల్స్ సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ రిచా చతుర్వేది తెలిపిన వివరాల ప్రకారం, చక్కెర అధికంగా ఉండే పానీయాలు, ప్రాసెస్ చేసిన ఆహారాలను మానేసినప్పుడు సహజంగానే కేలరీల వినియోగం తగ్గుతుంది. ఇది కాలక్రమేణా మొత్తం శరీర బరువు తగ్గడానికి దోహదపడుతుంది. ఫలితంగా ముఖం కూడా సన్నబడినట్లు కనిపిస్తుంది.అంతేకాకుండా, అధిక చక్కెర వినియోగం వల్ల శరీరంలో నీరు నిలిచిపోయి ముఖం ఉబ్బినట్లుగా కనిపిస్తుంది. చక్కెరను తగ్గించినప్పుడు ఈ నీటి నిల్వలు తగ్గి, బుగ్గలు, దవడల వద్ద వాపు తగ్గడం వల్ల ముఖం స్పష్టంగా కనిపిస్తుంది. అయితే, ఇది ముఖంలోని కొవ్వు తగ్గడం కాదని ఆమె స్పష్టం చేశారు. శరీరంలోని కొవ్వు అనేది జన్యువులు, వయసు, హార్మోన్ల ప్రభావంపై ఆధారపడి ఉంటుందని, కేవలం ముఖంలోని కొవ్వును మాత్రమే లక్ష్యంగా చేసుకుని తగ్గించడం సాధ్యం కాదని వివరించారు.ముంబైకి చెందిన మరో ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ షెహ్లా షేక్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చక్కెర మానేసిన వెంటనే ముఖంలో కనిపించే మార్పులు కేవలం నీటి నిల్వలు తగ్గడం వల్లేనని, అసలు కొవ్వు తగ్గడానికి సమయం పడుతుందని తెలిపారు. కాబట్టి, కేవలం చక్కెరను మానేయడంపైనే కాకుండా, సమతులాహారం, వ్యాయామం, తగినంత నీరు తాగడం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిపై దృష్టి సారించాలని నిపుణులు సూచిస్తున్నారు.

సూక్ష్మ పోషకాలు: ఏవి ఎందుకు అవసరమో తెలుసుకోండి!



శరీరానికి తక్కువ మోతాదులో అవసరమయ్యే విటమిన్లు, ఖనిజాలే సూక్ష్మ పోషకాలు
రోగనిరోధక శక్తి, ఎముకల ఆరోగ్యం, శక్తి ఉత్పత్తికి ఇవి అత్యంత కీలకం
విటమిన్ ఎ కంటి చూపుకు, ఐరన్ రక్త వృద్ధికి, కాల్షియం ఎముకల పటిష్టతకు అవసరం
సమతుల ఆహారం ద్వారానే ఈ పోషకాలను తగినంతగా పొందడం సాధ్యం

మన శరీరం ఒక సంక్లిష్టమైన యంత్రం లాంటిది. ఇది సక్రమంగా పనిచేయాలంటే కేవలం పిండిపదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు వంటి స్థూల పోషకాలు () మాత్రమే సరిపోవు. వాటితో పాటు చాలా తక్కువ పరిమాణంలో అవసరమయ్యే విటమిన్లు, ఖనిజ లవణాలు కూడా అత్యంత కీలకం. వీటినే సూక్ష్మ పోషకాలుఅని పిలుస్తారు. ఇవి మన శరీరానికి నేరుగా శక్తిని ఇవ్వకపోయినా, జీవక్రియలు సజావుగా సాగడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, అవయవాల పనితీరులో కీలక పాత్ర పోషిస్తాయి. రోజువారీ ఆహారంలో మనం తీసుకునే పదార్థాల ద్వారానే వీటిని పొందగలం. మన ఆరోగ్యానికి అత్యవసరమైన కొన్ని ముఖ్యమైన సూక్ష్మ పోషకాలు, వాటి ఉపయోగాలు, అవి లభించే ఆహార పదార్థాల జాబితా ఇక్కడ ఉంది.

విటమిన్లు:
విటమిన్ ఎ: ఇది కంటి చూపును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రేచీకటి వంటి సమస్యలను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. క్యారెట్లు, గుమ్మడికాయ, చిలగడదుంప, ఆకుకూరల్లో ఇది పుష్కలంగా లభిస్తుంది.
విటమిన్ బి12: శరీరంలో ఎర్ర రక్త కణాల తయారీకి, నరాల వ్యవస్థ పనితీరుకు ఇది చాలా అవసరం. డీఎన్ఏ సంశ్లేషణలోనూ దీనిది ముఖ్యమైన పాత్ర. శాకాహారులలో దీని లోపం ఎక్కువగా కనిపిస్తుంది. పాలు, గుడ్లు, చేపలు, మాంసం వంటి వాటిలో ఇది లభిస్తుంది.
ఫోలేట్ (విటమిన్ బి9): గర్భిణులకు ఇది అత్యంత ముఖ్యమైన విటమిన్. కణ విభజన, డీఎన్ఏ తయారీ, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఫోలేట్ అవసరం. ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, శనగల్లో ఇది సమృద్ధిగా ఉంటుంది.
విటమిన్ సి: ఇది ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. చర్మం, ఎముకలు, కండరాలను కలిపి ఉంచే కొల్లాజెన్ తయారీకి ఇది కీలకం. శరీరం ఐరన్‌ను గ్రహించడానికి కూడా సహాయపడుతుంది. ఉసిరి, జామ, నారింజ, నిమ్మ వంటి పండ్లలో ఇది అధికంగా ఉంటుంది.
విటమిన్ డి: 'సన్‌షైన్ విటమిన్' అని పిలిచే ఇది, శరీరం కాల్షియంను గ్రహించడానికి చాలా అవసరం. ఎముకలు, దంతాల పటిష్టతకు, కండరాల పనితీరుకు ఇది కీలకం. సూర్యరశ్మి ద్వారా శరీరం దీన్ని తయారు చేసుకుంటుంది. కొవ్వు ఉన్న చేపలు, గుడ్లలోనూ లభిస్తుంది.విటమిన్ ఇ: ఇది కూడా ఒక యాంటీఆక్సిడెంట్. శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నష్టం నుంచి కాపాడుతుంది. చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. బాదం, వేరుశనగ, పొద్దుతిరుగుడు విత్తనాలలో ఇది ఎక్కువగా ఉంటుంది.విటమిన్ కె: రక్తం గడ్డకట్టే ప్రక్రియలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. గాయాలు తగిలినప్పుడు అధిక రక్తస్రావాన్ని నివారిస్తుంది. ఎముకల ఆరోగ్యానికి కూడా ఇది చాలా అవసరం. ఆకుపచ్చని ఆకుకూరలు, బ్రోకలీలో విటమిన్ కె సమృద్ధిగా దొరుకుతుంది.
ఖనిజాల లవణాలు
ఐరన్: శరీరంలో హిమోగ్లోబిన్ తయారీకి ఐరన్ అత్యంత కీలకం. ఇది ఊపిరితిత్తుల నుంచి శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది. దీని లోపం వల్ల రక్తహీనత వస్తుంది. ఆకుకూరలు, పప్పులు, మాంసం, బెల్లంలో ఇది అధికంగా లభిస్తుంది.
కాల్షియం: ఎముకలు, దంతాల నిర్మాణానికి, వాటి పటిష్ఠతకు కాల్షియం ప్రధాన ఆధారం. కండరాల సంకోచ వ్యాకోచాలకు, నరాల పనితీరుకు కూడా ఇది అవసరం. పాలు, పెరుగు, నువ్వులు, రాగి వంటి వాటిలో కాల్షియం పుష్కలంగా దొరుకుతుంది.
మెగ్నీషియం: శరీరంలో జరిగే వందలాది జీవక్రియలకు మెగ్నీషియం అవసరం. శక్తి ఉత్పత్తి, కండరాలు, నరాల పనితీరును నియంత్రిస్తుంది. గింజలు, విత్తనాలు, ఆకుకూరలలో ఇది సమృద్ధిగా ఉంటుంది.
జింక్: రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి జింక్ చాలా ముఖ్యం. గాయాలు త్వరగా మానడానికి, డీఎన్ఏ, ప్రొటీన్ల సంశ్లేషణకు సహాయపడుతుంది. పప్పులు, గింజలు, మాంసంలో జింక్ లభిస్తుంది.
అయోడిన్: థైరాయిడ్ గ్రంథి సరైన రీతిలో పనిచేయడానికి, థైరాయిడ్ హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి అయోడిన్ అవసరం. అయోడైజ్డ్ ఉప్పు, సముద్రపు చేపలలో ఇది ఉంటుంది.
పొటాషియం: శరీరంలోని ద్రవాల సమతుల్యతను కాపాడటంలో, నరాల సంకేతాలను ప్రసారం చేయడంలో, కండరాల పనితీరులో ఇది సహాయపడుతుంది. అరటిపండు, బంగాళాదుంప, పప్పు ధాన్యాలలో ఇది ఎక్కువగా దొరుకుతుంది.
సెలీనియం: ఇది కూడా ఒక యాంటీఆక్సిడెంట్. థైరాయిడ్ పనితీరుకు, కణాలను నష్టం నుంచి కాపాడటానికి సహాయపడుతుంది. చేపలు, గుడ్లు, గింజలలో సెలీనియం లభిస్తుంది.
కాబట్టి, మన రోజువారీ ఆహారంలో రంగురంగుల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, గింజలు చేర్చుకోవడం ద్వారా ఈ సూక్ష్మ పోషకాలను తగినంతగా పొంది, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చు. ఆరోగ్యమే మహాభాగ్యం అని గుర్తుంచుకోవాలి.

మాంసాహారం తిన్నా విటమిన్ బీ12 లోపమా?

మాంసాహారం తీసుకున్నప్పటికీ బీ12 లోపం వచ్చే అవకాశం
ఆహారం కన్నా జీర్ణవ్యవస్థలో సమస్యలే లోపానికి ప్రధాన కారణం
దీర్ఘకాలిక మందులు, వయసు పైబడటం, గట్ సమస్యలు కూడా ఓ కారణమే
అలసట, నరాల బలహీనత, జ్ఞాపకశక్తి తగ్గడం వంటివి ప్రధాన లక్షణాలు

విటమిన్ బీ12 లోపం అనగానే చాలామంది అది కేవలం శాకాహారులకు మాత్రమే వచ్చే సమస్యగా భావిస్తారు. కానీ అది పూర్తిగా వాస్తవం కాదు. రోజూ మాంసం, చేపలు, గుడ్లు, పాలు వంటివి తీసుకునే వారిలోనూ బీ12 లోపం తీవ్రంగా కనిపించవచ్చు. దీనికి ప్రధాన కారణం ఆహారం తీసుకోకపోవడం కాదు, తీసుకున్న ఆహారాన్ని శరీరం సరిగ్గా గ్రహించలేకపోవడమేనని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.విటమిన్ బీ12 ఎక్కువగా జంతు సంబంధిత ఆహారంలో లభిస్తుంది. శరీరం దీన్ని పెద్ద మొత్తంలో నిల్వ చేసుకుంటుంది కాబట్టి, లోపం బయటపడటానికి కొన్నిసార్లు ఏళ్లు పట్టవచ్చు. శరీరంలో బీ12 జీర్ణమయ్యే ప్రక్రియ చాలా క్లిష్టమైనది. మనం తిన్న ఆహారం నుంచి బీ12ను కడుపులోని యాసిడ్ వేరు చేస్తుంది. ఆ తర్వాత అది 'ఇంట్రిన్సిక్ ఫ్యాక్టర్' అనే ప్రొటీన్‌తో కలిసి చిన్నపేగు చివరి భాగంలో శోషించబడుతుంది. ఈ ప్రక్రియలో ఎక్కడ ఆటంకం కలిగినా లోపం తలెత్తుతుంది.


సినిమా ఇండస్ట్రీలో బయట అనుకున్నంత బ్యాడ్ ఏమీ లేదు

హీరోయిన్ కావడం నా డ్రీమ్. ఆ ప్రయత్నంలో ఉండగా ఈ అవకాశం వచ్చింది. ఆడిషన్స్ చేసి నన్ను సెలక్ట్ చేశారు. ఇందులో నాది విలేజ్ నేపథ్యంలో సాగే ఎమోషనల్ క్యారెక్టర్. తొలి సినిమాలోనే నటనకు అవకాశం ఉన్న పాత్ర దొరకడం అదృష్టంగా భావిస్తున్నా' అని నటి దష్వికe.కె అన్నారు. దినేష్ తేజ్ సరసన ఆమె నటించిన చిత్రం 'తత్వం' మర్డర్ మిస్టరీ నేపథ్య కథాంశంతో రూపొందిన ఈచిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. శీమకుర్తి వంశీకృష్ణ, శ్వేత పసుపులేటి నిర్మాతలు. అక్టోబర్ 2న సినిమా విడుదల కానున్నది.ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో దష్వికe విలేకరులతో మాట్లాడింది. ఇందులోని తన పాత్రలో గ్రే షేడ్స్ ఉంటాయని, కిల్లర్ అన్వేషణలో హీరోకి సపోర్ట్ చేస్తూ ఉంటానని, జనరల్‌గా మలయాళంలో ఇలాంటి కథలు వస్తుంటాయని, తెలుగులో ఈ తరహా కథ రావడం ప్రథమమని, ప్రేక్షకులకు కొత్త అనుభూతినిచ్చే సినిమా ఇదని కథానాయిక దష్వికe పేర్కొన్నారు. దర్శకుడు అర్జున్ క్లారిటీతో సినిమా చేశారని, హీరో దినేష్ యాక్షన్ సీక్వెన్స్ చేసేటప్పుడు చాలా సహకరించారని, సాంకేతికంగా కూడా సినిమా అభినందనీయంగా ఉంటుందని దష్వికe తెలిపింది.



ఆ సౌండ్ హనుమాన్ టెంపుల్ లో కాదు

హీరో అల్లు శిరీష్ చేసిన డీజే సౌండ్ ఫిర్యాదుపై సైబరాబాద్ పోలీసులు స్పందించారు. అర్ధరాత్రి వరకు భారీ శబ్దాలతో ఇబ్బంది కలుగుతోందంటూ శిరీష్ చేసిన ఫిర్యాదుపై విచారణ చేపట్టిన పోలీసులు, ఆ శబ్దాలకు హనుమాన్ ఆలయానికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.ఈ విషయమై అల్లు శిరీష్‌తో మాట్లాడినట్లు పోలీసులు వెల్లడించారు. సదరు శబ్దాలు గణేశ్ నిమజ్జనం ఊరేగింపు నుంచి వచ్చాయని, హనుమాన్ ఆలయం నుంచి కాదని వివరించారు. కార్యక్రమ నిర్వాహకులతో కూడా చర్చించామని, ఇప్పటికే నిమజ్జనం పూర్తయిందని వారు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు



నెట్‌ఫ్లిక్స్‌లోకి మెగాస్టార్

చిరంజీవి..



తెలుగు చిత్రసీమలో దాదాపు 48 ఏళ్లుగా అగ్ర కథానాయకుడిగా కొనసాగుతున్న మెగాస్టార్ చిరంజీవి, ఇప్పుడు సరికొత్త బాటలో ప్రయాణించేందుకు సిద్ధమయ్యారు. వెండితెరపై తన మాస్ ఇమేజ్‌తో ప్రేక్షకులను అలరిస్తూనే, మరోవైపు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై తనదైన ముద్ర వేయనున్నారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌తో కలిసి ఆయన ఒక ప్రత్యేకమైన పాడ్‌కాస్ట్ సిరీస్ చేయబోతున్నారు.తొలుత చిరంజీవి జీవిత ప్రస్థానంపై ఒక డాక్యుమెంటరీని రూపొందించాలని భావించినప్పటికీ, పాడ్‌కాస్ట్ అయితే తన భావాలను మరింత స్వేచ్ఛగా, నేరుగా పంచుకోవడానికి వీలుంటుందని ఆయన భావించినట్లు తెలుస్తోంది. ఈ వినూత్న ఆలోచనను ఆయన కుమార్తె, నిర్మాత సుస్మిత కొణిదెలతో పాటు ప్రముఖ రచయిత బీవీఎస్ రవి ప్రతిపాదించగా, చిరంజీవి వెంటనే అంగీకరించినట్లు సమాచారం.

జ్యోతిక కోసం సూర్య నాలుగేళ్లు ఎదురుచూశాడు..

సీనియర్ నటుడు శివకుమార్ తన కుమారుడు సూర్య, కోడలు జ్యోతికల బంధం గురించి ఎంతో ఆనందంగా మాట్లాడారు. పెళ్లి తర్వాత 18 ఏళ్ల పాటు జ్యోతిక తమ కుటుంబంతోనే కలిసి ఉండిపోయిందని ఆయన ప్రశంసించారు. ఇటీవల జరిగిన 'జేఎఫ్‌డబ్ల్యూ ఫేవరెట్స్ అవార్డ్స్ 2026' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. "కనిపించిన ప్రతి అమ్మాయిని ప్రేమించలేం అని సూర్య ఒకప్పుడు వాళ్ల అమ్మతో చెప్పేవాడు. ఆ తర్వాత ముంబైకి చెందిన జ్యోతికతో ప్రేమలో పడ్డాడు. ఆమెనే పెళ్లి చేసుకోవాలనే నిశ్చయంతో నాలుగేళ్ల పాటు ఎదురుచూశాడు" అని నాటి విషయాలను గుర్తుచేసుకున్నారు.



'షాక్' (నెట్ ఫ్లిక్స్) సిరీస్ రివ్యూ!

పరిణీతి చోప్రా ప్రధానమైన పాత్రను పోషించిన వెబ్ సిరీస్ 'షాక్: ట్రస్ట్ నో వన్'. స్వప్న మల్హోత్రా – సిద్ధార్థ్ మల్హోత్రా సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాకి, రెన్సిల్ డిసిల్వా దర్శకత్వం వహించాడు. హిందీలో రూపొందిన ఈ సిరీస్, తెలుగుతో పాటు ఇతర భాషల్లోను ఈ నెల 24వ తేదీ నుంచి 'నెట్ ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. మిస్టరీ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన ఈ సిరీస్ కథేమిటనేది ఇప్పుడు చూద్దాం. అన్విత (పరిణీతి చోప్రా) .. అలోక్ (తాహిర్ రాజ్ భాసిన్) భార్యాభర్తలు. 'సిమ్లా'లో వాళ్ల లైఫ్ హ్యాపీగా సాగిపోతూ ఉంటుంది. అక్కడి హాస్పిటల్లో 'భాస్కర్' (సుమిత్ వ్యాస్) డాక్టర్ గా పనిచేస్తూ ఉంటాడు. ఆయన భార్య శ్రేయ (హర్లీన్ సేథీ) ఇద్దరూ కూడా అలోక్ ఫ్యామిలీకి స్నేహితులుగా ఉంటారు. అన్వితకి నెలలు నిండటంతో, భాస్కర్ హాస్పిటల్లోనే చేరుస్తారు. అక్కడే ఆమె ఒక



పాపకి జన్మమిస్తుంది. ఆ పాపకి 'అపేక్ష' అనే పేరు అనుకుంటారు.అయితే ఊహించని విధంగా హాస్పిటల్ నుంచి 'అపేక్ష' మాయమవుతుంది. హాస్పిటల్ కి సంబంధం లేని ఒక లేడీ, నర్స్ వేషంలో వచ్చి పాపని తీసుకెళ్లిపోయిందనే విషయాన్ని తెలుసుకుంటారు. కాకపోతే ఒక వైపున సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో, ఆమె ఎవరనేది కనుక్కోలేకపోతారు. అలా ఎనిమిదేళ్లు గడిచిపోతాయి. అన్విత – అలోక్ దంపతులకు 'సిద్ధి' అనే మరో పాప పుడుతుంది. అయినా అన్విత మాత్రం 'అపేక్ష'ను మరిచిపోలేకపోతుంది. తన కూతురు బ్రతికే ఉందనీ, తన ఆచూకీ తప్పకుండా తెలుస్తుందనే నమ్మకంతో ఉంటుంది. ఈ నేపథ్యంలో అన్విత అత్తగారు 'మాధురి' తరచూ ఒక మాంత్రికుడిని కలుస్తూ ఉంటుంది.

సూర్యతో సినిమాపై నోరు విప్పిన రాజమౌళి

ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా ఖ్యాతిని చాటిన దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, విలక్షణ నటుడు సూర్య కాంబినేషన్‌లో సినిమా వస్తే చూడాలని అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబోపై రాజమౌళి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. సూర్యతో సినిమా చేస్తే అది కచ్చితంగా చాలా ప్రత్యేకంగా (స్పెషల్) ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఆ విషయం గురించి మాట్లాడటానికి ఇది సరైన సమయం కాదని సున్నితంగా దాటవేశారు.ఇటీవల మలయాళ నటుడు ఫహద్ ఫాసిల్ నటించిన 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' అనే సినిమా ప్రీ-రిలీజ్ వేడుకకు రాజమౌళి, సూర్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నకు రాజమౌళి సమాధానమిచ్చారు. "మీరు ఈ ప్రశ్న అడుగుతారని ఊహించే ఇక్కడికి వచ్చాను. దానికి సమాధానం



కూడా సిద్ధం చేసుకున్నాను. కానీ, మనం ఇక్కడికి వచ్చింది 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' సినిమాను ప్రమోట్ చేయడానికి. ఇప్పుడు నేను, సూర్య సినిమా గురించి మాట్లాడితే, అదే హెడ్‌లైన్ అవుతుంది. అసలు సినిమా పక్కకు వెళ్లిపోతుంది. అది సరికాదు" అని అన్నారు.అదే సమయంలో అభిమానులకు భరోసా ఇస్తూ.. "మేమిద్దరం కలిసి ఎప్పుడు సినిమా చేసినా, అది కచ్చితంగా చాలా ప్రత్యేకంగా ఉంటుంది" అని చెప్పడంతో సూర్య అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. అంతటితో ఆగకుండా సూర్యను రాజమౌళి అభినందనలతో ముంచెత్తారు. ఇటీవల 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' వంటి చిత్రాలతో వరుస విజయాలు సాధించడం 'డబుల్ ధమాకా' అని ప్రశంసించారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.